RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 27 ఆగస్ట్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:74



రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలోని విఘ్నాలను తొలగించి అందరికీ ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం ప్రసాదించాలని ముఖ్యమంత్రి విఘ్నేశ్వరుడుని ప్రార్థించారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. ఈ గణపతి నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సంవత్సరం కూడా వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నదని చెప్పారు

## - రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు
## - ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు.
ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను వినాయకుడు తొలగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వినాయకుడిని ప్రార్థించారు.

పరమ పవిత్రమైన వినాయక చవితి పర్వదినం సందర్భంగా మనందరం ఇళ్లలో మట్టి వినాయకుడిని పూజిద్దామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

మట్టి వినాయకుడిని పూజించడం పర్యావరణంకు మేలుచేయడంతో పాటు అది మన సంస్కృతి అని చెప్పారు.

రాష్ట్రంలోని ప్రతి మండపంలోను మట్టి వినాయకులను పెట్టి పూజించి మన సంస్కృతిని, పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

ఊరూరూరా వెలసిన వినాయక మండపాలను ఈ ఏడాది ప్రజా ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తోంది. వినాయక మండప నిర్వహకులు అందరూ అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలు అన్ని పాటించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

## సాదాబైనామాల పరిష్కారానికి దారి చూపినవి భూభారతి
## తొలగిన కోర్టు స్టే- దరఖాస్తులకు త్వరలో మోక్షం
## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ :- భూభారతి చట్టం ద్వారా సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

సాదాబైనామాలపై ఉన్న స్టేను రాష్ట్ర హైకోర్టు మంగళవారం నాడు తొలగించిందని ఈ తీర్పు లక్షలాది మంది పేద ప్రజల కలలను సాకారం చేస్తుందన్నారు.

సాదా బై నామాల విషయంలో గత ప్రభుత్వం పేద ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు

ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించారని కానీ 2020 ఆర్ ఓ ఆర్ చట్టంలో ఈ దరఖాస్తుల పరిష్కారానికి మార్గం చూపించలేదని విమర్శించారు. ఫలితంగా 9.26 లక్షల దరఖాస్తులు పరిష్కారం కాకుండా పోయాయని దీనిపై కొంతమంది హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సాదా బైనామాల దరఖాస్తులను పరిష్కరించి పేదలకు న్యాయం చేయాలన్న ఆలోచనతో తమ ప్రభుత్వం నిరంతరం హైకోర్టులో కేసుకు ముగింపు లభించేలా కృషి చేసిందన్నారు.

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచన మేరకు ఈ సమస్యకు పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం భూభారతి చట్టంలో స్పష్టమైన నిబంధనలను పొందుపరిచిందని తెలిపారు.

సాదా బైనామాల దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇప్పటికే ఇందుకు సంబంధించిన గ్రౌండ్ వర్క్ పూర్తి చేయడం జరిగిందన్నారు.

గత ప్రభుత్వం అక్రమంగా తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపేశామని, దేశంలోని 18 రాష్ట్రాలలో అధ్యయనం చేసి భూభారతి -2025 చట్టాన్ని రూపొందించామన్నారు.

రోల్ మోడల్‌గా నిలిచిన ఈ భూభారతి చట్టం మేరకు రైతన్నల , ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు సదస్సులు నిర్వహించగా 8.60 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలపారు. ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపించే తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.





బీహార్ లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఓట్ అధికార్ యాత్రలో పాల్గొని రాహుల్ గాంధీ కి సంఘీభావం ప్రకటించిన తెలంగాణ నాయకులు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకాటి శ్రీహరి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి తదితరులు.. ఇందులో భాగంగా పూల్ పరాస్ వద్ద లోకసభ ఎంపీ ప్రియాంక గాంధీ గారిని కలిసిన తెలంగాణ నాయకులు...

# బండి సంజయ్ కి టీపీసిసి చీఫ్ మహేష్ గౌడ్ సవాల్

## 12 ఏళ్ల బీజేపీ పాలన... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలన పై కరీంనగర్ నడిబొడ్డున చర్చకు సిద్ధమా?

మీరు కార్పొరేటర్ కాదు కేంద్ర మంత్రివి సంగతి మర్చిపోకు

ఎలాంటి సెక్యూరిటీ లేకుండా తిరగడానికి నేను సిద్దం..? మీరు సిద్ధమా..?

కరీంనగర్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఎన్నిసార్లు ఓడిపోయావో గుర్తు లేదా..?

స్థానిక ఎన్నికల్లో బీజేపీకి ఘోర పరాజయం తప్పదు. రాజకీయ సన్యాసం తీసుకోవడానికి బండి సంజయ్ సిద్దంగా ఉండాలి.

రాముడు, దేవుడు పేరు చెప్పకుండా, అయోధ్య అక్షింతలు అని ప్రచారం చేయకుండా గెలవగలవా.

దేవుడు పేరు చెప్పుకుని రాజకీయాలు చేసే మీరు కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి గాని, వేములవాడ రాజా రాజేశ్వర దేవాలయ అభివృద్ధి కి ఒక్క పైసా అయినా ఇచ్చావా.

కేంద్రం నుండి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టుల కేటాయింపులో అన్యాయం జరగుతుందని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక దాటవేస్తూ పక్కదారి పట్టిస్తున్నారు.

కేంద్ర మంత్రిగా తెలంగాణకు, కరీంనగర్‌కు ఏమీ చెశారో లెక్కలు చెప్పగలవా..?

కరీంనగర్‌కు ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారు..? ఎంత మంది యువతకు ఉద్యాగాలు ఇప్పించారు...?

బీసీకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రం అన్యాయం చేస్తున్నా బీసీ బిడ్డగా ఎందుకు ప్రశ్నించడం లేదు..?

మతం పేరుతో గెలుస్తూ భావోద్వేగాలను రెచ్చగొడుతుంది మీరు కాదా..?

ముస్లిం పేరుతో బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న మీరు, మీ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలు బీసీల్లో ఉండడంపై ఏమి సమాధానం చెబుతారు..?

అక్కడ ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తే లేనిది.. ఇక్కడిస్తే తప్పేంటి..?

ముస్లింలలో పేదలు లేరా..? వారికి న్యాయం జరగకూడదా..?

ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ నిర్ధిష్టంగా ఆధారాలతో నిరూపించడంతో సమాధానం చెప్పుకులేక బీజేపీ పక్కదారి పట్టిస్తుంది.



యూరియా కొరతతో రైతులు నానవస్థలు పడుతుంటే.. చొరవ తీసుకొని మాట్లాడలేని కేంద్ర మంత్రివి

కేంద్ర హెూం మంత్రి అయ్యి ఉండి రోహింగ్యాలు గురించి నువ్వే మాట్లాడితే ఎలా

12 ఏళ్ల బీజేపీ పాలనలో 24 కోట్ల ఉద్యోగాలు రావాలి..తెలంగాణకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చర్చిద్దామా?

రాజకీయ సన్యాసం తీసుకోవడానికి సిద్ధంగా ఉండు.

మీకు సన్యాసం ఖాయం..

మఠంలో మీకు స్థిర నివాసం ఖాయం.

# గాంధీ భవన్ లో పల్లిలు అమ్ముకునే వ్యక్తి స్థాయి కూడా క్రిశాంక్ సరిపోడు

**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**

తిరుపతి రెడ్డి,కొండల్ రెడ్డిని కొస్తే డబ్బులు వస్తవి అని క్రిశాంక్ అంటుండు

పదేండ్లు దిగమింగిన సొమ్ము కేసీఆర్ షాడో జోగిన పల్లి సంతోష్ ను కొస్తే అక్రమ డబ్బులు అన్ని బయటకు వస్తవి

కేసీఆర్ బినామీ సంతోష్ ను కింది నుండి పై వరకు కోయి క్రిశాంక్ డబ్బులు వస్తవి

రేవంత్ రెడ్డి కుటుంబం గురించి మాట్లాడే స్థాయి క్రిశాంక్ ది కాదు

గాంధీ భవన్ లో పల్లిలు అమ్ముకునే వ్యక్తి స్థాయి కూడా క్రిశాంక్ సరిపొడు

జబర్దస్త్ లో కొంత మంది స్టార్లు అయ్యారు

అలాగే నువ్వు కూడా కేసీఆర్,కేటిఆర్ కు భజన చేసి స్టార్ వు కలవాని అనుకుంటున్నావు

భజన చెయ్ కానీ రేవంత్ రెడ్డి కుటుంబం జోలికి వస్తే నీ రెండు దవడ పండ్లు రాలగొడతా

కొంత మంది జెఫ్ఫా ,ఉల్ఫా,తలమాసిన వాళ్ళు రేవంత్ రెడ్డి కుటుంబం గురించి



మాట్లాడుతున్నారు

క్రిశాంక్ కు పిచ్చి ఎక్కిందని ఆయన పక్కన ఉన్న అనుచరులు చెవుతున్నారు

బీజేపీ అధ్యక్షుడు రామ చందర్ రావు మమ్మి యో,డమ్మియో ,డాడీయో తెలియదు

ఎన్నికల్లో ఆయనకు డిపాజిట్ కూడా రాలేదు

అలాంటి వ్యక్తి గుంరించి కాంగ్రెస్ స్పందించదు

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు.

# గంటల వ్యవధిలోనే జలమండలి కార్మికుల సమస్యలకు పరిష్కారం

వార్తా 2 లో

## వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు



రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం కలిసి వచ్చి, రైతన్నల కుటుంబాల్లో సుఖ శాంతులు వెల్లి విరిసేలా దీవించాలని గణనాథుని ప్రార్థించిన కేసీఆర్

వినాయక చవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ గారు శుభాకాంక్షలు తెలిపారు.

అన్ని విఘ్నాలను తొలగించి ప్రజలకు శుభాలను చేకూర్చే ఆదిదేవునిగా విఘ్నేశ్వరుడు హిందూ మత సంప్రదాయంలో ప్రత్యేక పూజలు అందుకుంటారని తెలిపారు.దేశ ప్రజల సామాజిక జీవన విధానంలో గణనాథుని నవరాత్రి వేడుకలు.,పల్లె నుండి పట్టణం దాకా ప్రజల సాంస్కృతిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తున్నదని అన్నారు. వినాయక చవితి పర్వదినం నుండి ప్రారంభం అయ్యే గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, ప్రజల్లో మతసామరస్యం, దైవభక్తి, సమష్టి తత్వం మరింతగా బలపడాలని కేసీఆర్ ఆకాంక్షించారు.



ప్రజాబలం

27 ఆగస్ట్ 2025 బుధవారం

# తెలంగాణలో యూరియా చిక్కులు..

వ్యవసాయాధార తెలంగాణ రాష్ట్రం యూరియా సంక్షోభంలో చిక్కుకున్నదా? నిజంగానే కొరత ఉన్నదా? రాజకీయావసరాలు కొరతను తీవ్రం చేస్తున్నాయా? రైతు ఆందోళనను మరింత జటిలం చేసేకన్నా సమస్యను పరిష్కరించే మార్గాలు అన్వేషించే ప్రయత్నం జరుగుతున్నదా. మోతాదుకు మించిన ఎరువుల వాడకం దీర్ఘకాలిక వ్యవసాయ నష్టాలకు కారణం కాకుండా ప్రయత్నం చేయవచ్చు గదా.. తెలంగాణ ఒక వ్యవసాయ రాష్ట్రం, ఇక్కడ వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలు విస్తృతంగా పండిస్తారు. ఈ పంటలు ఏపుగా ఎదగడానికి రైతులు యూరియాతోబాటు ఒక్క నైట్రోజన్ ఎరువుపై ఎక్కువగా ఆధారపడతారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్), మంచి వర్షాలు కురిసి శ్రీరామ్‌సాగర్, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ వంటి సాగునీటి ప్రాజెక్టుల్లో సరిపడా నీరు వచ్చిన కారణంగా 118 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతోంది. ఇది గత సంవత్సరం కంటే 27% ఎక్కువ. అయితే, యూరియా కొరత వల్ల రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు, నిరసనలు చేస్తున్నారు, అలాగే పంట నష్టాల గురించి ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో ఎకరానికి 170–173 కిలోల ఎరువు వినియోగం ఉంది. ఇది జాతీయ సగటు (100– 120 కిలోలు) కంటే ఎక్కువ. ఈ వ్యాసం తెలంగాణ యూరియా అవసరాలు, కొరతకు కారణాలు, వివిధ వర్గాల అభిప్రాయాలు, పరిష్కార మార్గాలను వివరించే ప్రయత్నం చేస్తున్నది. 2025 ఖరీఫ్ సీజన్‌కు కేంద్రం తెలంగాణకు 9.8 లక్షల మెట్రిక్ టన్నుల (ఎల్ఎంటి) యూరియా కేటాయించింది. దేశవ్యాప్తంగా 65 మిలియన్ టన్నుల ఎరువులలో భాగంగానే కేటాయింపులు జరిగాయి. అయితే, రాష్ట్ర వ్యవసాయ అధికారులు ఇక్కడి పంటలకోసం 10.48 ఎల్ఎంటి అవసరమని చెబుతున్నారు. సాగు విస్తీర్ణం పెరిగడం వల్ల అదనపు అవసరాలు కావాలనేది వాళ్ల వాదన. రాష్ట్రంలో 45 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి, 44.64 లక్షల ఎకరాలు పత్తి పంట, 5.97 లక్షల ఎకరాలు మొక్కజొన్న పంట ఈ సీజన్‌లో ఖాస్తు జరుగుతున్నది. ఈ పంటల కోసం ఏప్రిల్ నుంచి ఆగస్టు 2025 వరకు, 8.3 ఎల్ఎంటి కేటాయించినప్పటికీ, కేవలం 5.32–5.42 ఎల్ఎంటి మాత్రమే సరఫరా అయింది. మిగతా 2.69–3 ఎల్ఎంటి కొరత ఏర్పడింది. జిల్లాల వారీగా పరిశీలించినప్పుడు మహబూబాబాద్‌లో 40,500 ఎంటి అవసరమైతే 18,100 ఎంటి మాత్రమే సరఫరా అయింది. నల్గొండకు 43,450 ఎంటి అవసరమైతే 27,000 ఎంటి మాత్రమే వచ్చింది. ఈ కొరత వల్ల 53.51 లక్షల హెక్టార్లలో 10–15% పంట నష్టం జరిగే పరిస్థితులు నెలకొన్నాయి. యూరియా కొరతకు అనేక కారణాలున్నాయి. పంపిణీ లోపాల పర్యవసానంగా మెదక్, సిద్దిపేట, జోగులాంబ గద్వాల్, రాజన్న సిరిసిల్ల, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో రైతులు యూరియా కోసం ఉదయం నుంచి క్యూలో నిలబడుతూ ఇబ్బందుల పాలయినట్టు అక్కడి వార్తలు చెబుతున్నాయి. ఒక్కో ఆధార్ కార్డుకు ఒకటి లేదా రెండు 45- కిలోల బస్తాలు మాత్రమే లభిస్తాయి. దీని వల్ల నిరసనలు, రోడ్డు ఆందోళనలు జరుగుతున్నాయి. బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలు కూడా యూరియా సంక్షోభానికి ప్రధాన కారణాలు. యూరియాసబ్సిడీ ధర రూ. 266.50, కానీ బ్లాక్ మార్కెట్లో రూ. 325- 400కు అమ్ముతున్నారు. డీలర్లు, మధ్యవర్తులు, కొందరు రాజకీయ నాయకులతో సంబంధం ఉన్నవారు యూరియాను నిల్వ చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వ్యవసాయేతర రంగాలకు యూరియా వాడకం పెరగడం కూడా ఇప్పటి కొరతకు కారణం. సబ్సిడీ యూరియా వ్యవసాయానికి బదులు డీజిల్ ఎగ్జాస్ట్ ఫ్లూయిడ్ (డిఇఎఫ్), ప్లైవుడ్ రెసిన్లు, ఔషధాల తయారీకి ఉపయోగిస్తున్నారు. హైదరాబాద్‌లోని రవాణా, ఔషధ పరిశ్రమలు ఈ సమస్యను పెంచుతున్నాయి. ఉత్పత్తి, సరఫరా సమస్యలు ఇప్పటి యూరియా సంక్షోభానికి మూలకారణం. రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) యూనిట్ గ్యాస్ లీక్లు, సాంకేతిక సమస్యల కారణంగా 78 రోజులుగా మూతపడింది. ఆగస్టు 14 నుంచి ఉత్పత్తి ఆగిపోయి, ఆగస్టు 25 నాటికి తిరిగి ప్రారంభమైతాదని అంటున్నారు. ఇతర యూనిట్లు (తల్చేర్, నాగార్జున) కూడా తగినంత ఉత్పత్తి చేయడం లేదు. అంతర్జాతీయంగా సహజ వాయువు ధరలు, రవాణా సమస్యలు, చైనా ఎగుమతుల నిషేధం వల్ల కూడా దిగుమతులు తగ్గాయి. తెలంగాణ రైతులు అధికంగా యూరియా వాడుతున్నారు. ఇది సహజ మృత్తికల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తోంది. 1970లలో ఎకరానికి ఒక బస్తా యూరియా వాడకం జరిగితే, ఇప్పుడు 10 బస్తాల వరకు వాడుతున్నారు. కౌలు రైతులు త్వరిత లాభాల కోసం ఎక్కువ యూరియా వాడడం వలన డిమాండ్ పెరుగుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం, పంపిణీలో లోటుపాట్లు, దిగుమతులపై ఆధారపడటం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. ప్రస్తుత సంక్షోభం ఆందోళనకర దశలో క్రమంలో రాజకీయ వర్గాలు తమ కనుకూలంగా మలుచుకో జూస్తున్నాయి. రైతులు సోషల్ మీడియాలో తమ సమస్యలను పంచుకుంటూ, యూరియా కొరత వల్ల పంటలు కోల్పోతామనే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రైతు స్వరాజ్య వేదిక, ఆల్ ఇండియా కిసాన్ సభ వంటి సంఘాలు నిరసనలు చేస్తూ, యూరియా సరఫరా పెంచాలని, బ్లాక్ మార్కెటింగ్ ఆపాలని డిమాండ్ చేస్తున్నాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రం సరిపడా యూరియా సరఫరా చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ఏప్రిల్ –ఆగస్టు 2025లో 3.20 ఎల్ఎంటి కొరత ఉందని, ఆర్ఎఫ్‌సిఎల్ వైఫల్యాన్ని వారు విమర్శిస్తున్నారు. అయితే కేంద్ర మంత్రి జెపి నడ్డా తగినంత యూరియా సరఫరా చేస్తున్నామని, రాష్ట్రం యూరియా అధిక వినియోగం, బ్లాక్ మార్కెటింగ్‌తోబాటు రాజకీయ ప్రయోజనాలకోసం సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం కారణంగా రైతాంగంలో భయాందోళనలు పెరిగాయని వాదిస్తున్నారు. యూరియా ద్వారా అన్ని రాజకీయ పార్టీలు లబ్ధి పొందగలమనే భావనతో ఉన్నాయి. బిఆరెస్ నాయకులు కెటిరామారావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా కొరత సృష్టించిందని, బిఆర్ఎస్ హయాంలో ఇలాంటి సమస్యలు లేవని ఆరోపిస్తున్నారు. వ్యవసాయరంగ నిపుణులు మాత్రం యూరియా అపరిమిత వినియోగం ఆందోళన కలిగిస్తున్నదని అభిప్రాయపడుతున్నారు. ఆర్గానిక్ వ్యవసాయం, మట్టి పరీక్షల ద్వారా ఎరువుల వాడకం తగ్గించాలని, ఇది మట్టి ఆరోగ్యాన్ని కాపాడుతుందని సూచిస్తున్నారు. ఆగస్టు 20, 2025 నాటికి, కేంద్రం అదనంగా 50,000 ఎంటి యూరియా సరఫరాకు ఆమోదం తెలిపింది. కర్ణాటక నుంచి 10,800 ఎంటి వచ్చిందని ప్రభుత్వం వివరిస్తున్నది. నాలుగు విడుతలలో దిగుమతులు ఆగస్టు చివరి నాటికి రానున్నాయి. కానీ రాష్ట్రం మరో 80,000 ఎంటి కోసం కేంద్రాన్ని కోరుతున్నది. ఈ క్రమంలోనే ఆర్ఎఫ్‌సిఎల్ రిపేర్లు కొనసాగుతున్నాయి . తక్షణ చర్యలు: 'కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో యూరియా సరఫరా పెంచాల్సిన అవసరమున్నది. బ్లాక్ మార్కెటింగ్ ఆపడానికి కఠిన చర్యలు చేపట్టి సరఫరా వ్యవస్థను పర్యవేక్షించాల్సిన అవసరమున్నది. అలాగే యూరియా తక్షణ సరఫరా కోసం రైల్వే రవాణా, దిగుమతులను వేగవంతం చేయాలి. ఇవే కాకుండా భవిష్యత్తులో యూరియా వినియోగాన్ని నియంత్రించే చర్యలపై దృష్టి సారించాలి. రైతులకు యూరియా తక్కువ వాడేలా శిక్షణ ఇస్తూ నానో యూరియా, ఆర్గానిక్ ఎరువులను ప్రోత్సహించాలి.ఎప్పటికప్పుడు మట్టి పరీక్షలను ప్రోత్సహించడం కూడా అవసరమని వ్యవసాయ శాస్త్రవేత్తలు అంటున్నారు. వీటికి తోడు పరిశ్రమలకు యూరియా దుర్వినియోగాన్ని నిరోధించాలి. తెలంగాణలో యూరియా సంక్షోభం వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రస్ఫుటం చేస్తున్నది–. సబ్సిడీలపై ఆధారపడటం, అంతర్జాతీయ సరఫరా సమస్యలు, ప్రణాళికా లోపాలు కూడా ఈ సమస్యను భూతద్దంలో చూపుతున్నాయి. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించకపోతే, రైతులు కష్టాలు ఎదుర్కొంటారు. రానున్న రోజుల్లో ఆహార భద్రతకు ముప్పు ఏర్పడవచ్చు. మెరుగైన సమన్వయం, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు తెలంగాణ వ్యవసాయానికి బలమైన భవిష్యత్తును నిర్మించేలా ప్రణాళికలు రూపొందించటం తక్షణావసరం.

# గంటల వ్యవధిలోనే జలమండలి కార్మికుల సమస్యలకు పరిష్కారం

**జలమండలి ఎండి అశోక్ రెడ్డితో జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ**
**ఐఎన్‌టీయూసీ తరపున మధుయాష్కి గౌడ్ భేటీ**
**కార్మికుల ఓటీ కంపాన్సేషన్ ( పరిహారాన్ని ) చెల్లించేందుకు**
**ఉత్తర్వులు విడుదల**
**హర్షం వ్యక్తం చేసిన కార్మికులు**



జలమండలి కార్మికులకు రావాల్సిన ఓటి కంపన్జేషన్ గంటల వ్యవధిలోనే పరిష్కారం అయింది. టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ, తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు శ్రీ మధుయాష్కి గౌడ్ గారు జలమండలి ఎండి అశోక్ రెడ్డి గారితో సమావేశమై ఓటీ కంపాన్జేషన్స్ సమస్య పరిష్కరించాలని సూచించారు. స్పందించిన ఎండి గారు వెంటనే తగు ఉత్తర్వులు జారీ చేయించారు. ఐఎన్ టీయూసీ అనుబంధ జలమండలి ఉద్యోగ సంఘాల తరపున మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ గారు, ఐఎన్‌టీయూసీ నేత మొగుళ్ళ రాజి రెడ్డి గారితో కలిసి మధుయాష్కి గౌడ్ గారు ఈరోజు జలమండలి ఎండి అశోక్ రెడ్డి గారిని కలిశారు. ఈ సందర్భంగా జలమండలి ఉద్యోగులు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా కార్మికుల ఓటీ అలవెన్సులు తక్షణమే విడుదల చేయాలని ఎండి గారిని కోరారు దీనిపై స్పందించిన ఎండి అశోక్ రెడ్డి గారు ఫైనాన్స్ విభాగం అధికారులతో వెంటనే మాట్లాడి, జులై వరకు బకాయి ఉన్న ఓటీ అలవెన్సులను విడుదల చేయాలని ఆదేశించారు తరువాత మధుయాష్కి గారు జలమండలి ఫైనాన్స్ విభాగ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి గారిని కూడా కలిసి కార్మికుల ఓటీ అలవెన్సులను వెంటనే విడుదల చేయాలని సూచించారు. దీనికి స్పందించిన పద్మావతి గారు తక్షణమే ఓటీ అలవెన్సులు విడుదల చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. దీంతో రెండు గంటల వ్యవధిలోనే వేలాది జలమండలి కార్మికుల సమస్య తీరడంతో కార్మికులందరూ వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ గారు మాట్లాడుతూ.. జలమండలి ఉద్యోగులు, కార్మికుల సమస్యలు తమకు తెలుసని.. వాటిని చిత్తశుద్ధితో పరిష్కరిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో 24/7 పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కష్టపడుతున్న కార్మికులకు ఓటి అలవెన్స్ అందడంలో ఆలస్యం జరగకూడదు అన్నారు. ఇకనుంచి ప్రతి నెల 10 తారీకు లోపు ఓటి ఎలవెన్స లిస్టు పంపిస్తే 15 తారీకు వరకు అలవెన్సు కార్మికులకు అందుతాయని పేర్కొన్నారు. త్వరలో యూనియన్ ఎన్నికలపైనా తగు నిర్ణయం తీసుకునేలా మాట్లాడుతామన్నారు. ఉద్యోగులు కార్మికుల సమస్యలపై సిఎం గారి దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజు, అల్లి శ్రవాన్ కుమార్, ఎండీ జాంగిర్, బి.దేవేందర్, సైద్ అక్తర్ అలీ, బి.నర్సింగ్ రావు, బి.జయ్ రాజ్, బి.మహేష్ బి. సాయి చరణ్

# బైరాన్‌పల్లి నెత్తుటి గాథకు నేటితో 77ఏళ్లు

సరిగ్గా 77 ఏళ్ల క్రితం...బైరాన్‌పల్లిలో నరమేధం... మట్టిమనుషుల తిరుగుబాటు.. దోపిడీపై దండయాత్ర.. నిజాం మూకలపై నిప్పుల యాత్ర.. అగ్ని జ్వాలలై రగిలిన నెత్తుటి మడుగు.. గడ్డి కోసిన చేతులే కొడవళ్లు పట్టాయి. బువ్వొండిన చేతులే తుపాకీలు పట్టాయి. దొరల దాష్టీకాలకు... రజాకార్ల రాక్షసత్వానికి వ్యతిరేకంగా పిడికిలెత్తాయి. గడీల పాలనను ప్రజలే తరిమికొట్టారు. సామాన్యులే సాయుధులై రణనినాదం చేశారు. రైతన్నలే నిప్పుకణికలై విప్లవ శంఖం పూరించారు. వీర యోధుల త్యాగాలకు నెత్తుటి సాక్ష్యమే బైరాన్ పల్లి. నాటి తరానికే కాదు... నేటి తరానికీ స్పూర్తినిస్తోంది.1948 ఆగస్టు 27న బైరాన్‌పల్లిలో నరమేధం జరిగింది. సాయుధ పోరులో 118 మంది వీరమరణం పొందారు. భారత చరిత్రలోనే మాయని మచ్చగా నిలిచినా... భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమైందిఅది 1948 ఆగస్టు 27ఆ రోజు బైరాన్‌పల్లిలో ఉన్మాదం

తాండవించింది. గ్రామ స్వరాజ్యం కోసం 92 మంది ఒకే రోజు నిజాం సేనల చేతుల్లో బలయ్యారు.బైరాన్‌పల్లి పోరాటం కేవలం నిజాం వ్యతిరేక పోరాటమే కాదు.. చరిత్రలోకి తొంగిచూస్తే అది బ్రిటిష్ వ్యతిరేక పోరాటం.. సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమం.. నిజాం సేనలను తొలుత ఊరి పొలిమేరల్లోకి తరిమికొట్టిన సాహసం వారిది. గ్రామాలపై దాడులు చేసి ఊళ్లకు ఊళ్లే తగలబెట్టి వల్లకాడుగా మార్చారు రజాకార్లు. నిజాం రజాకార్ల అకృత్యాలకు ఎంతోమంది తమ మాన ప్రాణాలను కోల్పోయారు. వీరుల్ని నిరాయుధుల్ని చేసి ప్రాణాలు తీసిన పిరికిపందల చరిత్ర ఒక వైపు ఉంటే.. మరోవైపు త్యాగాల చరిత్ర.. వ్యక్తి స్వార్థం లేని ఒక సమూహ లక్ష్యం

లిగిన మహోన్నత చరిత్ర.. వరంగల్ జిల్లాలోని బైరాన్‌పల్లి నేడు వీర బైరాన్‌పల్లిగా మారింది. జనగామ డివిజన్ మద్దూర్ మండలంలోని గ్రామం బైరాన్‌పల్లి...ఏనాటికీ బైరాన్‌పల్లి పోరాట చరిత్ర మరువనిది. అనేకసార్లు నిజాం మూకలను తరిమికొట్టిన గ్రామం. వీరోచిత పోరాట కేంద్రం. నిజాం మూకల తూటాలకు, సైన్యం వికృత క్రీడకు బలిపశువయినా శౌర్యాన్ని చూపింది. తిరుగుబాటుకు నెలవుగా మారింది. పోరాటకాలంలో బైరాన్‌పల్లి ప్రజలు ప్రక్క గ్రామాల ప్రజలకు అండగా నిలిచారు. రజాకార్లకు ఎదురొడ్డి త్యాగాలు చేశారు. సాటి మనిషి పట్ల ఆ గ్రామం చూపిన తెగువ తెగిపోతున్న మానవ సంబంధాలకు ఆదర్శం. ఆపదొస్తే ఆదుకోవటం ఎంత బాధ్యతో

లింగాపూర్ ఘటన అద్దంలా కనబడుతున్నది. ఆంధ్రమహాసభ పేరుతో ప్రజల్లోకి వచ్చిన ఎర్రజెండా నింపిన చైతన్యం అలాంటిది.ఓ వైపు యావత్ భారతదేశం స్వాతంత్ర్య సంబురాల్లో మునిగితేలుతూ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుతుండగా మరో వైపు నిజాం రాజుల ఏలుబడిలో ఉన్న పల్లెలన్నీ రజాకారు మూకల ఆగడాలు, దుశ్చర్యలతో వణికిపోతున్నాయి. రజాకార్లను ఎదురించి పోరాడలేక పల్లె ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కాలం వెల్లదీస్తున్నారు. రజాకార్ల దురాగతాలను భరించలేక వారిపై తొలిసారిగా తిరుగుబాటు ప్రకటించి జంగ్‌సైరన్ చేసిన గ్రామమే.. వీరబైరాన్‌పల్లి. ఈ గ్రామానికి ఉన్న చారిత్రక నేపథ్యం మరే గ్రామానికి లేదనడంలో సందేహం లేదు. బైరాన్‌పల్లి.. ఈ ఊరు పేరు వింటేనే రజాకార్లు హడలిపోతారు. గ్రామంలో అడుగుపెట్టేందుకు నిజాం సైన్యాలు వణికిపోతాయి. పిల్లల నుంచి పడుచు యువతుల దాకా..అంతా ఒక్కటై హైదరాబాద్ సంస్థానాన్ని సవాల్ చేస్తున్న కాలమది. నిజాం చీకటిపాలన నుంచి బయటపడి భారత యూనియన్‌లో ప్రజాస్వామిక స్వేచ్ఛాగాలులు పీల్చాలని ప్రతి గుండె, ప్రతి గ్రామం తహతహలాడుతున్న సందర్భమది. వరంగల్ జిల్లా బైరాన్‌పల్లి (నాటి నల్లగొండ జిల్లా) ఈ ఆకాంక్షలకు నిలువెత్తు ఆకృతిగా నిలిచింది. ఫలితం..గ్రామరక్షణ దళం ఏర్పాటుబైరాన్‌పల్లిలో ఇమ్మడి రాజిరెడ్డి, దుబ్బూరి రామిరెడ్డి, మోటం రామయ్యలాంటి యువకులు గ్రామరక్షణ దళాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వానికి పన్నులు కట్టడం మానేశారు. దొరలపై ధిక్కార స్వరం వినిపించి గ్రామమంతా ఒకేతాటిపై నిలిచేలా చేశారు. తమ పొరుగు గ్రామమైన లింగాపూర్‌పై దాడిచేసి ధాన్యాన్ని ఎత్తుకెళుతున్న క్రమంలో... బైరాన్‌పల్లి గ్రామరక్షక దళం నాయకులు, గ్రామస్తులంతా ఏకమై గొడ్డళ్లు, బరిసెలు, ఒడిసెలతో ఎదురుదాడికి దిగారు. దీంతో కక్షగట్టిన రజాకార్లు బైరాన్‌పల్లిని విధ్వంసం చేయాలనే నిర్ణయానికొచ్చారు.1948 మే నెలలో బైరాన్‌పల్లిపై దాడికి విఫలయత్నం1948 మే నెలలో 60 మంది రజాకార్లు తుపాకులతో బైరాన్‌పల్లిపై దాడికి ప్రయత్నించి విఫలమయ్యారు. రెండోసారి 150 మంది రజాకార్లు పోరుగ్రామంపై దాడికి పాల్పడి ఓటమి చెందారు. ఇలా రెండుసార్లు ఘోరంగా విఫలమైన రజాకార్లు బైరాన్‌పల్లిపై ప్రతీకారం పెంచుకున్నారు. 1948 ఆగస్టు 27న రాక్షసులు పంజా విసిరారు. పారిపోవడానికి ప్రయత్నించిన ప్రజలందరిపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. మహిళలను నగ్నంగా చేసి.. బతుకమ్మ ఆడించిన రజాకార్ల పైశాచిక ఆనందం నేటికీ వారి మనసుల్లో మానని గాయంగానే మిగిలిపోయింది.అవి రజాకార్లు గ్రామాలపై పడి ధన, మాన, ప్రాణాలను దోచుకుంటూ రాక్షస క్రీడలను కొనసాగిస్తున్న రోజులు. వారిని ఎదిరించి పోరాడేందుకు యువకులంతా కలిసి గ్రామ రక్షక దళంగా ఏర్పడ్డారు. దూళ్మిట్ట, కూటిగల్, లింగాపూర్, బైరాన్‌పల్లిలోని గ్రామ రక్షక దళాలు బైరాన్‌పల్లిని ముఖ్య కేంద్రంగా చేసుకొని రజాకార్ల ఆగడాలను తిప్పికొట్టసాగారు. దీనికి ప్రతిగా రజాకార్లు గ్రామాలపై మూకుమ్మడి దాడులు చేస్తూ ఇళ్లను తగులబెట్టి దోపిడీకి పాల్పడే వాళ్లు. గ్రామాలపై దాడులు చేసి దోచుకున్న సంపదతో తిరిగి రజాకార్లపై బైరాన్‌పల్లి వద్ద దూబూరి రాంరెడ్డి, ముకుందాడ్డి, మురళీధర్‌రావు నాయకత్వంలో గ్రామ రక్షణ, గెరిల్లా దళాలు దాడిచేసి దోపిడీ సంపదను స్వాధీనం చేసుకొని పంచిపెట్టాయి.ఈ ఘటన తర్వాత బైరాన్‌పల్లిపై రజాకార్లు ఏ క్షణానైనా దాడికి పాల్పడే అవకాశముందనే అనుమానంతో గ్రామం నడిబొడ్డున ఎత్తైన బురుజు నిర్మించారు. బురుజుపైన మందుగుండు సామగ్రిని నిల్వ చేసుకున్నారు. అనుమానితులు కనిపిస్తే బురుజుపై కాపాలా ఉండే ఇద్దరు వ్యక్తులు నగారా (బెజ్జాయి) మోగించడంతో ఆ శబ్దానికి సమీప గ్రామాలైన వల్లంపట్ల, కూటిగల్, బెక్కట్, కొండాపూర్, లింగాపూర్, దూళ్మిట్ట గ్రామాల ప్రజలు పరిగెత్తుకొంటూ వచ్చేవారు. రెండుసార్లు బైరాన్‌పల్లిపై దాడికి ప్రయత్నించిన రజాకార్లను గ్రామరక్షక దళాలు తిప్పికొట్టడంతో 40 మంది రజాకార్లు ప్రాణాలు కోల్పోయారు. దీంతో కక్షగట్టిన రజాకార్లు ఏరియా కమాండర్ ఆషీం ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి రప్పించిన 500 మంది నిజాం సైనికులతో 1948 ఆగస్టు 27 తెల్లవారుఝామున బైరాన్‌పల్లిపై మూకుమ్మడి దాడి చేసి ప్రతీ ఇంట్లోకి ప్రవేశించి యువకులను బంధించి ఊరిబయటకు తీసుకువచ్చి లెంకలుగట్టి 96 మందిని కాల్చి చంపారు. మహిళలను వివస్త్రలుగాచేసి కుప్పగావేసిన మృతదేహాల చుట్టూ నగ్నంగా బతుకమ్మ ఆడించారు.బైరాన్‌పల్లిలో ఆరోజు ఏం జరిగింది..? 1948 ఆగస్టు చివరి వారంలో అర్ధరాత్రి, ఆ ఊరికి కాళరాత్రి అయింది. నిరంకుశత్వం.. దానవరూపమెత్తి ఊరి మహిళలను చెరబట్టింది. దాదాపు వందమందిని నిలబెట్టి నిలువునా కాల్చిచంపిందిఒకే రోజు 92 మంది గ్రామస్తులను రజాకార్లు పొట్టన పెట్టుకున్నారు. నాటి మారణకాండకు గ్రామం నడిబొడ్డులో ఉన్న బురుజు సాక్షీభూతంగా ప్రస్తుతం దర్శనమిస్తోంది. రజాకార్లను ఎదురించేందుకు బైరాన్‌పల్లి గ్రామంలోని యువకులంతా కలిసి గ్రామ రక్షక దళంగా ఏర్పడ్డారు. ఒక రోజు రజాకార్లు గ్రామానికి సమీపంలో ఉన్న ధూల్మిట్ట, లింగాపూర్ గ్రామాలను రజాకార్లు దోచుకొని, దోచుకున్న సొత్తుతో

బైరాన్‌పల్లి మీదుగా తిరుగు ప్రయాణమయ్యారు. దీనిని గమనించిన గ్రామరక్షక దళాలు రజాకార్లకు అడ్డు తిరిగి వారి వద్ద నుండి సొమ్మును స్వాధీనం చేసుకొని హెచ్చరికలు జారిచేస్తూ రజాకార్లను వదిలి వేసారు. దీంతో గ్రామంపై కక్ష పెట్టుకున్న రజాకారు మూకలు గ్రామంపై ఐదు సార్లు దాడి చేసి విఫలమయ్యారు. ఈ దాడులలో 20 మందికి పైగా రజాకార్లు మృతి చెందారు. దీంతో అప్పటి భువనగిరి డిప్యూటీ కలెక్టర్ హసీం బైరాన్‌పల్లి గ్రామాన్ని తిరుగుబాటు గ్రామంగా ప్రకటించి, గ్రామాన్ని నేల కూలుస్తానని సవాలు చేశాడు. రజాకార్లు ఎదో ఒక రోజు గ్రామంపై దాడి చేసే అవకాశం ఉందని భావించి గ్రామస్తులు గ్రామం చుట్టూ కోట గోడ నిర్మించుకొని మధ్యలో ఎత్తైన బురుజును నిర్మించుకొని దానిని రక్షణ కేంద్రాంగా మలుచుకున్నారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే బురుజుపైన ఉన్న గ్రామ రక్షక దళ సభ్యులు నగారాను మోగించేవారు.ఏరులై పారిన రక్తం..1947 ఆగస్ట్ 15వ తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా.. నిజాం రాష్ట్రంలో స్వేచ్ఛా వాయువులు వీయలేదు. మద్దూరు మండలం బైరాన్ పల్లి గ్రామం సహా చాలా గ్రామాల్లో రజాకార్ల పాశవిక దాడులకు అంతులేకుండా పోయింది. అయితే. బైరాన్‌పల్లి.. గట్టిగా నిలబడింది. ఊళ్లోని బురుజును స్థావరం చేసుకొని గ్రామంలోకి వచ్చిన రజాకార్లను ప్రతిఘటించి తరిమికొట్టేది. గ్రామరక్షణ దళాలను ఏర్పాటుచేసుకొని రాత్రింబవళ్లూ

కాపలా కాసేవారు. బైరాన్ పల్లి గ్రామంపై పట్టుకోసం రజాకార్లు ఐదుసార్లు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో సుమారు 24 మందికిపైగా రజాకార్లు ప్రజల చేతుల్లో మరణించారు. దీంతో బైరాన్‌పల్లిపై నిజాం మూకలు కక్ష పెంచుకున్నాయి. చివరకు దొంగదాడికి పాల్పడ్డాయి.1948 ఆగస్టు చివరి వారంలో రజాకార్లు, పోలీసులు..నిజాం సైన్యం సాయంతో 12 వందల మంది దాడికి దిగారు. జనగామలో రాత్రి 12గంటలకు పది బస్సులలో బయలుదేరారు. లద్దునూరు మీదుగా బైరాన్‌పల్లి చేరుకున్నారు. గ్రామం చుట్టూ దేరాలు వేశారు. ఉదయం నాలుగు గంటలకు బహిర్భూమికి వెళ్లిన వడ్ల నర్సయ్యను అదుపులోకి తీసుకున్నా రు. ఆయనను వెంటబెట్టుకొని గ్రామంలోకి వస్తుండగా, వారిని నెట్టివేసి నర్సయ్య ఊళ్లోకి పరుగుపెట్టాడు. రజాకార్లు గ్రామంలోకి చొరబడ్డారంటూ ప్రజలను అప్రమత్తం చేశాడు. నగారా మోగించాడు. దాంతో ఊళ్లో జనమంతా గ్రామ బురుజుపైకి వెళ్లి తలదాచుకున్నారు. వారికి రక్షణగా గ్రామరక్షక దళాలు నిలిచా యి. బురుజుపై నుంచి రజాకార్లపైకి కాల్పులు జరిపాయి. 1948 ఆగస్టు 27న వేకువజామున గ్రామంలో తుపాకీ మోతలు వినిపించాయి. ఊరంతా ఒక్కసారిగా ఉలిక్కి పడింది. నిజాం సైన్యాధ్యక్షుడు ఖాసీం నాయకత్వంలోని రజాకారు సైన్యం గ్రామంలో తమకు జరిగిన పరాభావానికి ప్రతీకారం తీర్చుకునేందుకు 12వందల మంది బలగంతో భారీ మందు గుండు సామగ్రి, తుపాకులతో దొంగచాటున గ్రామపొలిమేర్లకు చేరుకున్నారు. గ్రామపొలిమేర్లలో కాపలాగా ఉండి రజాకార్ల కదలికలను గ్రామ రక్షక దళాలకు అందించే విశ్వనాథ్‌భట్‌జోషిని రజాకార్లు పట్టుకొని

బంధించారు. తెల్లవారుజామున బహిర్భూమికి వచ్చిన ఉల్లెంగల వెంకటనర్సయ్యను రజాకార్లు పట్టుకోగా వారి నుండి తప్పించుకొని గ్రామాన్ని చేరుకొని రజాకార్లు గ్రామంలో చొరబడ్డారు అని కేకలు వేశాడు.గ్రామానికి రక్షణ కేంద్రంగా ఉన్న బురుజుపైనున్న దళ కమాండర్ రాజిరెడ్డి ప్రజలంతా రక్షణలోకి వెళ్లేందుకు నగారా మోగించాడు. బురుజుపై కాపలాగా ఉన్న మోటం రామయ్య, మోటం పోచయ్య, బలిజ భూమయ్య నిద్ర మత్తు వదిలించుకునే లోపుగానే రజాకార్ల తుపాకీ గుండ్లకు బలయ్యారు. ఫిరంగుల నుంచి వచ్చి పడ్డ నిప్పు రవ్వలతో బురుజుపై నిల్వ చేసిన మందుగుండు సామగ్రి పూర్తిగా కాలిపోయింది. దీంతో గ్రామంలోకి ప్రవేశించిన రజాకార్లు దొరికినోళ్లను దొరికినట్లుగా మట్టుపెట్టారు.

# సామాజిక న్యాయ యాత్రలో కాంగ్రెస్ సాహస యత్నం

భారత దేశంలో రిజర్వేషన్ల వ్యవస్థ స్వాతంత్ర్యానంతరం సామాజిక న్యాయం సాధనకు ఒక ప్రధాన సాధనంగా నిలిచింది. ముఖ్యంగా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగం రిజర్వేషన్లను అనుమతించింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యమైనదిగా కనిపించినా, అది చట్టపర, న్యాయపర పరిమితుల కఠిన పరీక్షను తప్పనిసరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వవచ్చు. కానీ ఈ చర్యలు సమానత్వ హక్కును ఉల్లంఘించ రాదు. అందుకే సుప్రీంకోర్టు తీర్పులు అత్యంత ప్రాధాన్యంగా మారాయి. 1992లో ఇంద్ర సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు మొత్తం 50 శాతం మించ కూడదని స్పష్టం చేసింది. రిజర్వేషన్లు శాశ్వత పరిష్కారం కాదని, తాత్కాలిక సహాయక చర్యలుగా మాత్రమే ఉండాలని తీర్పు చెప్పింది. తరువాత 2019లో కేంద్రం ఆర్థికంగా బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసింది. కానీ 50 శాతం పరిమితి ఇప్పటికీ రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో భాగమని కోర్టు పునరుద్ఘాటించింది. 2021లో మహారాష్ట్రలో మరాఠా వర్గానికి ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించగా, మొత్తం రిజర్వేషన్లు 60 శాతం దాటాయి. దీనిని సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా కుల గణన చేయలేవని, ఆ అధికారం కేంద్రమే కలిగినదని స్పష్టం చేసింది. ఈ తీర్పు తరువాత 50 శాతం పరిమితి మరింత బలమైన న్యాయపర అవరోధంగా నిలిచింది. రాష్ట్రాల అనుభవాలు కూడా దీనిని బలపరుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నించినా, 50 శాతం పరిమితి కారణంగా కేంద్ర ఆమోదం లభించలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో కాపులను బీసీ జాబితాలో చేర్చాలని చేసిన ప్రయత్నం కూడా ఇదే కారణంతో అమలులోకి రాలేదని ఉదాహరణలు చూపుతున్నాయి. కేవలం రాష్ట్రం చట్టం చేస్తే సరిపోదుబీ కేంద్ర అనుమతి, రాజ్యాంగ సవరణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిసరిగా అనుసరించాలి. కాబట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటే మొదట రాష్ట్ర శాసనసభలో చట్టం ఆమోదం పొందాలి. ఆ తరువాత గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం అవసరం. ముఖ్యంగా 50 శాతం పరిమితిని ఎత్తివేయాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. ఆ సవరణ కూడా సుప్రీంకోర్టు పరీక్షను తప్పని సరిగా ఎదుర్కోవాలి. ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ అనుభవజ్ఞులైన న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీనివల్ల చట్టపరమైన ఆటంకాలను తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. సామాజిక వాస్తవాల పరంగా చూస్తే బీసీలు దేశ జనాభాలో అత్యధిక వర్గమని అనేక అధ్యయనాలు నిర్ధారించాయి. 2023లో బీహార్‌లో జరిగిన కుల గణనలో బీసీలు 63 శాతం ఉన్నారని వెల్లడైంది. దేశవ్యాప్తంగా కూడా బీసీలు జనాభాలో సగానికి మించిన వారని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ పెంపు డిమాండ్ బలపడుతోంది. కానీ అది నేరుగా అమలు కావాలంటే కేంద్ర ఆధ్వర్యంలో కుల గణన జరగడం, బీసీల వెనుకబాటు తనాన్ని శాస్త్రీయ ఆధారాలతో నిరూపించడం, 50 శాతం పరిమితిని తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయడం, అంతేకాదు రిజర్వేషన్లతో పాటు విద్య, ఉపాధి, ఆర్థిక వనరులలో బీసీలకు ప్రత్యేక పథకాలు రూపకల్పన చేయడం తప్పనిసరి. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం రాజకీయంగా బీసీ ఓటు బ్యాంక్‌ను ఆకర్షించే వ్యూహంగా ఉన్నా, న్యాయపర పరిమితులను అధిగమించకుండా ఇది ఆచరణలోకి రావడం కష్టసాధ్యం. వాస్తవానికి బీసీల శక్తివంతీకరణకు చట్టపర, న్యాయబద్ధ చర్యలతో పాటు ఆర్థిక -విద్యా అవకాశాల విస్తరణే ప్రధాన మార్గం. కేవలం రిజర్వేషన్లే కాక సమగ్ర అభివృద్ధి చర్యల ద్వారానే నిజమైన సామాజిక సమానత్వం సాధ్యమవుతుంది. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల నిర్ణయం సామాజిక న్యాయం వైపు అడుగైనా, అది ఇంద్ర సాహ్నీ తీర్పు, మరాఠా కేసు తీర్పు, రాష్ట్రాల గత అనుభవాల వెలుగులో తప్పనిసరిగా కఠిన న్యాయపర పరీక్షను ఎదుర్కొంటుంది. చట్ట, న్యాయ పరిమితులలో ఉండకపోతే లక్ష్యం నెరవేరదు. కానీ కుల గణన, రాజ్యాంగ సవరణ, ప్రత్యేక అభివృద్ధి పథకాల సమన్వయం జరిగి న్యాయ నిపుణుల సూచనలతో ముందుకు సాగితేనే బీసీలకు వాస్తవ ప్రయోజనం కలుగుతుంది.

# ప్రపంచ రికార్డుల ప్రస్థానానికి ఆరంభం

1955 ఆగస్టు 27న బ్రిటన్‌లో వెలువడిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తొలి సంచిక, మానవ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం రాసింది. ఇప్పటి వరకు వ్యక్తుల వ్యక్తిగత కీర్తి, దేశాల ప్రత్యేకతలు, ప్రకృతి అద్భుతాలు విడివిడిగా పత్రికల్లో, పుస్తకాలలో నమోదు అయ్యేవి. కానీ వాటిని ఒకే చోట సమీకరించి, శాస్త్రీయంగా వర్గీకరించి, ప్రజలకు సులభంగా అందించే ప్రయత్నం ఇదే తొలిసారి. ఆ తొలి సంచికతోనే ఈ పుస్తకం ప్రపంచ వ్యాప్తంగా అపూర్వ ఆదరణ పొందింది. కాలక్రమేణా ఇది కేవలం ఒక పుస్తకమే కాకుండా, మానవ ప్రతిభ, కృషి, కల్పన, విచిత్రతలకు ప్రతిబింబంగా మారిన వేదికగా నిలిచింది. ఈ ఆలోచనకు బీజం 1951లో ఐర్లాండ్‌లో వేసిన ఒక వేట సంఘటన లో పడింది. గిన్నిస్ బ్రూవరీస్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ హ్యూ బీవర్, తన మిత్రులతో కలిసి వేటలో పాల్గొన్నప్పుడు "యూరప్‌లో అత్యంత వేగంగా ఎగిరే పక్షి ఏది?" అన్న ప్రశ్నపై వాదన ప్రారంభమైంది. వారు అందుబాటులో ఉన్న పుస్తకాలు తిరగేసినా తగిన ఆధారాలతో కూడిన సమాధానం దొరకలేదు. ఈ సంఘటన బీవర్ మదిలో ఒక వినూత్న ఆలోచనకు దారితీసింది. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి ప్రశ్నలకు, వాదనలకు ముగింపు పలికి, సమగ్ర సమాచారం అందించే ఒక గ్రంథం అవసరమని ఆయన గ్రహించారు. తన ఆలోచనను ఆచరణలోకి తీసుకు వెళ్లేందుకు బీవర్ లండన్‌లో గణాంక సేకరణలో ఖ్యాతి పొందిన కవల సోదరులు నోరిస్ మెక్‌విర్టర్, రాస్ మెక్‌విర్టర్‌లను సంప్రదించాడు. వీరు అప్పటికి ఫాక్ట్ ఫైండర్స్ ఏజెన్సీ పేరిట సమాచార సేకరణ సంస్థను నడుపు తున్నారు. గిన్నిస్ సంస్థ ఆర్థిక సహకారంతో ఈ సోదరులు విస్తృతంగా పరిశోధనలు చేసి, వివిధ రంగాల నుంచి రికార్డులను సేకరించారు. క్రీడలు, ప్రకృతి, శాస్త్రం, సాంకేతికం, మానవ ప్రతిభ, కళలు, వినోదం వంటి విభిన్న విభాగాల్లోని విశేషాలను గణాంకాలతో సమీకరించి, పుస్తక రూపంలో కూర్చారు. అనేక నెలల శ్రమతో సిద్ధమైన ఈ గ్రంథం 1955 ఆగస్టు 27న లండన్ ఫ్లీట్ స్ట్రీట్‌లో విడుదలైంది. 197 పేజీలతో వెలువడిన ఆ తొలి సంచిక అద్భుతమైన విజయాన్ని సాధించింది. విడుదలైన మొదటి రోజే అది ప్రజల దృష్టిని ఆకర్షించింది. నాలుగు నెలల వ్యవధిలోనే అది బ్రిటన్‌లో అత్యధికంగా అమ్ముడైన నాన్-ఫిక్షన్ పుస్తకంగా నిలిచింది. ఆ సంవత్సరం క్రిస్మస్ సీజన్ నాటికి దాదాపు ప్రతి ఇంటికి చేరేంతగా అది ప్రాచుర్యం పొందింది. ఆ తొలి సంచికలోనే అనేక ఆసక్తికరమైన రికార్డులు చోటు చేసుకున్నాయి. అమెరికాకు చెందిన రాబర్ట్ వాడ్లో 8 అడుగులు 11 అంగుళాల ఎత్తుతో అత్యంత పొడవైన మనిషిగా గుర్తింపు పొందాడు. భారత దేశానికి చెందిన గుల్ మహమ్మద్ కేవలం 57 సెంటీమీటర్ల ఎత్తుతో అత్యంత చిన్న మనిషిగా నమోదు అయ్యాడు. బ్రిటన్‌లో నడిచిన "మల్లార్డ్" స్టీమ్ లోకోమోటివ్ గంటకు 126 మైళ్ళ వేగంతో ప్రపంచం లోనే వేగవంతమైన రైలు కీర్తి సాధించింది. కాలిఫోర్నియా లోని బ్రిసిల్ కోన్ పైన్ సుమారు 4,000 ఏళ్ల వయసుతో అత్యంత పాత వృక్షంగా నిలిచింది. ప్రపంచం లోనే ఎత్తైన భవనం న్యూయార్క్ లోని "ఎంపైర్ స్టేట్ బిల్డింగ్"గా పేర్కొనబడింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ముద్రించ బడిన పుస్తకంగా బైబిల్ నమోదు అయింది. ఇవన్నీ పాఠకులను ఆకర్షించడమే కాకుండా, భవిష్యత్తు సంచికల పునాది వేయించాయి. ఈ పుస్తకం వెలువడిన రెండవ సంవత్సరానికే, 1956లో అమెరికాలో ప్రత్యేక సంచిక విడుదలైంది. తర్వాత ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లోనూ అనువాదాలు వచ్చాయి. కేవలం పది సంవత్సరాల్లోనే 3.5 మిలియన్ కాపీలు అమ్ముడై, ఒక అద్భుత ప్రచురణా చరిత్రను సృష్టించింది. 1960ల నాటికి ప్రతి సంవత్సరం కొత్త సంచిక వెలువడుతూ తాజా రికార్డులను సేకరించడం ప్రారంభమైంది. కాలక్రమేణా రికార్డులను సేకరించడం, ధృవీకరించడం శాస్త్రీయ ప్రమాణాలతో కూడిన కఠిన ప్రక్రియగా మారింది. ఈ గ్రంథం ప్రభావం విశేషం. మానవులలోని పోటీ భావన, కృషి, విశ్వాసం, ప్రతిభను వెలికి తీసింది. అనేక మంది వ్యక్తులు, సంస్థలు గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించాలనే తపనతో కొత్త రికార్డులు సృష్టించేందుకు ప్రేరణ పొందారు. ఈ ప్రస్థానం కేవలం రికార్డుల సేకరణకే పరిమితం కాకుండా, మానవ సృజనాత్మకతకు, ధైర్యానికి, పట్టుదలకు వేదికగా నిలిచింది. నేడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పేరుతో ఈ పుస్తకం 100కుపైగా దేశాల్లో, 20కుపైగా భాషల్లో ప్రచురించ బడుతోంది. ప్రతి సంవత్సరం కొత్త సంచిక వెలువడుతూ లక్షలాది కాపీలు అమ్ముడవుతున్నాయి. పుస్తకం మాత్రమే కాదు, టెలివిజన్ కార్యక్రమాలు, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విశేష ఆదరణ పొందుతోంది. 1951లో ఒక వేట ప్రయాణంలో పుట్టిన చిన్న ఆలోచన, 1955లో పుస్తక రూపంలో ఆవిష్కృతమై, నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని ఆకర్షించే అంతర్జాతీయ వేదికగా మారింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పుస్తకం కేవలం గణాంకాల సంకలనం మాత్రమే కాదు, మానవ కల్పనాశక్తి, కృషి, ప్రతిభ, ధైర్యానికి ప్రతిబింబం. ఇది ప్రపంచ అద్భుతాలను ఒకే అద్దంలో చూపించే చరిత్రాత్మక గ్రంథంగా, నేటికీ అప్రతిహతమైన ఆదరణతో కొనసాగుతోంది.

# సకల సంకట నివారకుడు వినాయకుడు

త్రిగుణాత్మకం స్వరూపుడు , త్రైమూర్త్య భావనతో విరాజిల్లుతున్న వినాయకుడు వైదిక కాలం నుండి భారతా వనిలో ఆది దైవ స్వరూపంగా ఉపాసించ బడుతున్నాడు . ప్రకృతిలో రజస్తమో గుణాది స్వరూపు డైన విఘ్నేశ్వరుని ' గుణేశుడు ' అని అభివర్ణించారు. కాలక్రమేణ గణేశుడు అయినాడు . గాణాపత్యం సంప్రదాయానుసారం గణము అనగా సత్య రజస్తమో గుణ సమ్మేళనం. ఈ త్రిగుణాధిపతి విఘ్నేశ్వరుడు పురాణేతిహాసాల బట్టి సకల దేవతా గణాలకు అధిపతి కనుక గణపతి సార్థక నామధేయం కలిగింది. లింగ పురాణం ప్రకారం బలగర్వితులైన రక్కసులు, స్వర్గ లోకాన్ని ఆక్రమించి, దేవతలను అష్ట కష్టా లకు గురి చేయగా వారు పరమ శివుని ప్రార్థించగా, ఆయన రాక్షస సంహారానికి గణపతిని సృష్టించి, రాక్షసులను సంహరించ మనగా , అందులో తన ప్రమేయం లేదని, ఆగ్రహించిన పార్వతి, పరమేశ్వరునిపై కోపాన్ని గణపతిపై ప్రదర్శించి, ఏనుగు తలతో , బాన కడుపు తో , వికార రూపుడై ఉండునటు శ పించగా, చింతా క్రాంతుడైన గణేశుని, శివు డూరడించి, సకల దేవత గణాధిపతిగా, సకల విఘ్న నివారణ దైవంగా అనుగ్రహించాడు. మరో కథనం ప్రకారం గజాసురుని సంహరించి, పరమేశ్వరుని అనుగ్రహంతో పార్వతి చేత పిండి బొమ్మగా చేయబడి, ప్రాణాలు కోల్పోయిన గణపతి, గణాసురుని తలతో పునరుజ్జీవితుడైనట్లు ప్రచారంలో ఉంది. పార్వతీ పరమేశ్వరులు విహరిస్తూ కొలనులో ఉండగా, గజదంపతుల శృంగారాన్ని చూచి మైమరచి, తామూ అదే రూపాలతో క్రీడించగా గజముఖుడైన గణపతి ఆవిర్భవించినట్లు ఐతిహ్యం. గణపతి, పరమేశ్వరునికి తనయుడే కాకుండా విష్ణు రూపుడు కూడా. " శుక్లాం బరధరం విష్ణుం, శశివర్ణం" అన్న ప్రస్తుతి నిరంతరం పఠితమే. పృథ్వీతత్వం ప్రధానంగా కలవారు పరమేశ్వరుని, జలతత్వం కలవాడు గణపతిని, తేజస్తత్వం కలవారు దుర్గా మాతను, వాయుతత్వం కలవారు సూర్యుని, ఆకాశ తత్వం కలవారు విష్ణువు ను ప్రార్థిస్తు ఉండగా , కేవలం ఒక దేవతా మూర్తి కి ఏ శుభకార్యంలో నైనా, తొలి పూజ గావించడం పాంచభౌతిక శరీరధారు లైన మానవులు ఆచరించే సంప్రదాయం, ప్రత్యేకం. సకల దేవతా మూర్తి యైన గణేశుని శుభకార్యాలో తొలి పూజార్హుని చేయడం సనాతన ఆచారం. భాద్రపద శుక్లపక్ష చవితి నాడు గజాసుర సంహారం చేసినందున ఆనాటి నుండే గజానన పూజ ప్రారంభ మైనట్లు కథనం. భాద్రపద శుద్ధ చవితినాడు గణా అధిపతియైన విఘ్నేశ్వరునికి యథా విధిగా ఏకవింశతి పత్రాలతో అర్చించి, తరించడం భారతా వనిలో తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతికి ప్రతీక. వినాయక చవితి జాతీయ సమైక్య పర్వదినంగా లో కమాన్య తిలక్ లాంటి నాయకులు నిర్వహించారు. భారత దేశంలోనే కాక , విదేశాలలోనూ వినాయకుని ఆరాధన ఉంది. 13 వ శతాబ్ది నాటి గణపతి విగ్రహం కిరీటా లంకృతునిగా జావాలో లభించింది. సంయాములో లభించిన విఘ్నేశ్వరుడు కూర్మ వాహనుడు. ఒక చేతిలో చింతామణిని ధరించి ఉండడం ఈ విగ్రహ ప్రత్యేకత. ఈ బొమ్మ ఉన్న వ్రాతప్రతి హనో యు లభించింది. జపాన్ సుమో యోధులు కుస్తీ ఫోజులో ఉన్న గణపతి ద్వయ విగ్రహం లభించింది. క్రీ.శ, 14వ శతాబ్దికి చెందిన గణపతి విగ్రహం కంబోడియాలో లభించగా, విద్యా ప్రదాతగా కొలిచే ఈ గణపతి చేతులలో పుస్తకం, గంటంగా ఉపయోగించే దంతం ఉన్నాయి. చైనా , జపాన్ లో లభ్యం కాబడిన గణేశ గ్రహాలు ఒక చేతిలో గొడలి, మరో చేతిలో కేరెట్ పటుకుని ఉండగా , వీటిని గర్భధాతు గణపతు లంటారు. శక్తితో కూడిన హేరంబ గణపతి విగ్రహం టిబెట్ లో లభ్యమైంది. హేరంబ గణపతి పంచభూతాల తత్వాన్ని సూచించే రూపంలో సింహాసనాసీనుడైన, నృసింహ గణపతి తత్వాల మేళవింపుగా అనాది కాలం నుండి పూజార్హమై ఉంది. ధన్వంతరిగా లంబోదరుడు ఉదర సంబంధ వ్యాధులను నయం చేసే దేవతగా కొలువ బడుతున్నాడు. అష్ట వినాయకులుగా ప్రసిద్ధి పొందిన దేవతా రూపాలు మహారాష్ట్రలో నెలకొని ఉన్నాయి. వికటరాజ రూపంలో మోరేగావ్లో మయారేశ్వరునిగా, పాలి గణపతి రూపంలో భల్లారే శ్వర్ లో లంబో దరునిగా , మాత్ లో వరద వినాయకునిగా, మహోదర రూపంలో ఓజార్ లో, విఘ్నేశ్వరుని గా విఘ్నరాజ రూపంలో లెన్యాద్రిలో , గిరిజాత్మజ రూపంలో ధూమ్రవర్ణునిగా, తేవూర్లో చింతా మణి రూపంలో వక్ర దంతునిగా , సిద్ధిటేక్ లో సిద్ధి వినాయక రూపంలో సిద్ధేశ్వర స్వామిగా , రంజన్ గావ్లో మహా గణపతి రూపంలో గజాననునికి మహారాష్ట్ర గణపతి ఆరాధన భూమిగా నిలచి ఉంది.

# పెరుగుతున్న కుబేరులు అప్పుల్లో ప్రభుత్వాలు

మొత్తం ప్రపంచ సంపద 471 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇందులో సుమారు 16 ట్రిలియన్ డాలర్ల సంపద సుమారు మూడువేల మంది కుబేరుల మధ్య కేంద్రీకృతం కావడం ఆలోచించదగ్గ విషయం. ప్రపంచం మొత్తం లో అమెరికా, చైనా, రష్యాలు 50% బిలియనీర్లను కలిగి ఉన్నాయి. అమెరికా అత్యధిక సంపద 902 మంది బిలియనీర్ల చేతుల్లో ఉంది. చైనాలో 1.7 ట్రిలియన్ డాలర్ల సంపద 450 మంది చేతుల్లో, ఇండియాలో 200 మంది కుబేరుల చేతుల్లో అత్యధిక సంపద కేంద్రీకృతమైనది. కొన్ని గణాంకాల ప్రకారం ప్రపంచంలోని మొత్తం సంపదలో 43 శాతం సంపద కేవలం 1% మంది చేతుల్లో ఉంది. కుబేరుల సంఖ్య పెరుగుతున్నా, ప్రపంచంలో పేదరికం మాత్రం పోవడం లేదు. ఈనాటికీ ప్రపంచంలో అత్యధిక శాతం మంది అత్యల్ప ఆదాయంతో జీవిస్తూ, జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేక చెట్ల క్రింద, ఫుట్‌పాత్‌ల మీద, మురికివాడల్లోను అత్యంత దుర్భర జీవితం గడుపుతున్నారు. కొన్ని దేశాల ప్రజలు తినడానికి తిండిలేక, తాగడానికి పరిశుభ్రమైన నీరు లేక అలమటిస్తున్నారు. అడ్డదారిలో డబ్బును సంపాదించడం, బినామీల పేరుతో కోట్ల కొలది సంపదను దాచడం, అందరికీ చెందవలసిన సంపద కేవలం కొద్ది మంది చేతిలో కేంద్రీకృతం కావడం వంటి చర్యల ద్వారా పేదలు మరింత పేదలుగా, కుబేరులు సంపదలో మరింత శక్తి వంతులుగా తయారు కావడం ప్రపంచంలో జరుగుతున్న దుర్మార్గమైన అవినీతి తతంగంగా పేర్కొనవచ్చు. తమ తెలివితేటలతో ధనవంతులుగా ఎదగడం ఒక ప్రక్రియ కాగా, అదే తెలివి తేటలతో, మోసంతో, సంపదనంతా ఒకే చోట కేంద్రీకృతం చేసుకోవడం అవినీతికి పరాకాష్ఠ. ప్రపంచ వ్యాప్తంగా ఈ అవినీతి జాడ్యం ఒక మహమ్మారిలా వ్యాపించింది. దీనికి అడ్డుకట్ట వేయడం ప్రస్తుతానికి సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. అవినీతికి, నిష్పాక్షికతకు ప్రతిరూపంగా కఠిన చట్టాలతో అవినీతిని అణచివేసే దేశాలుగా పేరుగాంచిన అమెరికా, చైనాల్లో కూడా అత్యధిక సంపద కేవలం కొద్ది కుటుంబాలకే పరిమితం కావడం ఆయా దేశాల ఆర్థిక డొల్లతనాన్ని ప్రస్ఫుటం చేస్తున్నది. పైగా ఈ దేశాల ఆదాయం స్థిరాస్తుల పెరుగుదలవలన సాధ్యమయింది. ఆస్తుల విలువ పడిపోతే వీటి అర్థిక పతనం తథ్యం. ప్రస్తుత ప్రపంచ ఆదాయంలో అధిక శాతం రియల్ ఎస్టేట్, సాఫ్ట్‌వేర్ రంగాలనుంచి లభిస్తున్నది. అమెరికా, చైనా, జపాన్ దేశాలు జిడిపిలో ముందంజలో ఉన్నాయి.మరికొన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంతో అట్టుడికిపోతున్నాయి. ఎక్కడైతే సంపద సమానంగా పంచబడుతుందో అక్కడ అభివృద్ధి జరుగుతుంది. ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ప్రపంచ జనాభా పెరుగుతున్నది. పెరుగుతున్న జనాభాకు తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. విద్య, వైద్య, ఆరోగ్య రంగాలు అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగాలి. అప్పుడే ప్రజల జీవన ప్రమాణాల స్థాయి మెరుగుపడుతుంది. ఆర్థిక అవినీతి వలన పేదలు ఇంకా పేదలుగా, ధనికులు మరింత ధనికులుగా మారిపోతున్నారు. ఆర్థిక అసమానతలు మరింత పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిణామాలకు మూలకారణం అవినీతి, ఆర్థిక దోపిడీ. ఆర్థికంగా ఎదగడానికి ఎన్నో అడ్డదారులు ఏర్పడుతున్నాయి. తక్కువ వేతనాలతో వెట్టిచాకిరీ చేయించడానికి బాలకార్మిక వ్యవస్థను ప్రోత్సహించడం, మాదక ద్రవ్యాల అక్రమ తయారీ, రవాణా, మహిళలను అనైతిక కార్యకలాపాలకు ఉపయోగించడం, ఉగ్రవాదులను ప్రోత్సహించడం ఇలా ఒకటేమిటి ఆర్థికంగా ఎదగడానికి చేసే అనైతిక చర్యలన్నింటినీ వినియోగించుకునే మార్గాలను సుగమం చేసుకోవడానికి చేసే అరాచకాలకు నడుస్తున్న ప్రపంచ చరిత్ర నిలువుటద్దం పడుతున్నది. ఆర్థిక అవినీతి అత్యంత పాపకార్యంగా మారిపోయి, అంతర్జాతీయ సమాజాన్ని శాసిస్తున్నది. ధనార్జన కోసం సాగే వేటలో సామాన్యులు సమిధలుగా మారిపోతున్నారు. అవినీతి విషవృక్షమై, శాఖోపశాఖలుగా విస్తరించి సామాన్యుల బతుకు ముఖచిత్రాలను తలక్రిందులు చేస్తున్నది. ఇకనైనా ప్రపంచ ఆర్థిక నీతి మారాలి. అభివృద్ధి అంటే అందరికీ కనీస అవసరాలు అందుబాటులోకి రావాలి. అపారమైన సంపద కేవలం కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కాకూడదు. అవినీతి రహితమైన ధనార్జన, ఆర్థిక ఎదుగుదల ఆహ్వానించదగ్గ పరిణామమే. అవినీతితో సంపన్నులు కావడం ముమ్మాటికీ అవాంఛనీయం. అవినీతి కోట్లాది మంది జీవితాలకు శాపంగా పరిణమిస్తున్నది. అవినీతి పరులను సమాజం క్షమించకూడదు. విలువల విధ్వంస ఫలితంగా ఏర్పడిన ఒక వ్యవస్థీకృత నేరం అవినీతి.

## క్షేత్రస్థాయి పటిష్టత పై జనసేన దృష్టి

విశాఖపట్టణం, ఆగస్టు 26, జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సిద్ధమవుతుంది. అందుకే విశాఖలో మూడు రోజులపాటు విస్తృత స్థాయిసమావేశం నిర్వహిస్తున్నారు.ఆగస్ట్ 28వ తేదీ నుంచి 30వ తేదీవరకు మూడు రోజులు విస్తృత స్థాయి సమావేశం విశాఖ లో నిర్వాహిస్తున్నారు. ఈ మూడు రోజులు పాటు సేనతో సేనాని పేరిట జరిగే కార్యక్రమంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. 28వ తేదీన జనసేన లెజిస్టేటివ్ పార్టీ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో జనసేన ఎమ్మెల్యేల నుంచి పవన్ కల్యాణ్ ఫీడ్ బ్యాక్ తీసుకుంటారు. పార్టీ క్షేత్రస్థాయిలో ఎలా ఉంది? కూటమి పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై ఎమ్మెల్యే అభిప్రాయాలను తెలుసుకుంటారు.టీడీపీ ప్రతి ఏటా నిర్వహించిన మహానాడు తరహాలో ఈ సమావేశాలను మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. అలాగే జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో అధికారులు తమ మాట వినడం లేదని ఎప్పటి నుంచో ఎమ్మెల్యేలు ఆరోపిస్తున్నారు. తాము ఎమ్మెల్యేలుగా ఉన్నప్పటికీ తమ మాట వినకుండా టీడీపీ ఇన్ ఛార్జుల మాటకే విలువ ఇస్తున్నారని, నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ జనసేనకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఇటీవల తరచూ ఎమ్మెల్యేలు చెబుతుండటంతో 28వ తేదీన జరిగే లెజిస్టేటివ్ సమావేశంలో దీనిపై కూలంకషంగా చర్చించే అవకాశముంది. ఎక్కడెక్కడ ఇబ్బందులున్నాయో తెలుసుకుని వాటిని టీడీపీ అధినేత చంద్రబాబు ముందు ఉంచే ప్రయత్నంలో భాగంగా ఈ సమావేశాన్ని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు తెలిసింది ఈతరం నేతలను గాడిన తేవడం కష్టమేనా? పార్లమెంటు నియోజకవర్గాల వారీగా... 28వ తేదీ మధ్యాహ్నం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. ఆగస్ట్ 29వ తేదీన ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు పార్లిమెంట్ నియోజక వర్గాల వారిగా పదిమంది పార్టీ నేతలతో చర్చిస్తారు. అనంతరం పర్యావరణం , మహిళా బాధ్యత పై రక్షిత మంచినీటి పథకం, ఉపాధి క్షల్పన,మీద చర్చలు ఉంటాయి. కొత్త నాయకత్వం బయటకు వచ్చేలా ప్రోత్సహించేందుకే ఈ రకమైన సమావేశాలు అని జనసేన చెబుతుంది. విపక్షం సోషల్ మీడియా వినియోగించి చేసిన దుష్ప్రచారంపై కూడా చర్చిస్తారు. ఏడాది నుంచి అందించిన సుపరిపాలన మీద చర్చ జరుగుతుంది. ఎన్నికలు గడిచి పథ్నాలుగు నెలలు కావడంతో ఇప్పటి వరకు పార్టీ శ్రేణులతో గడిపే సమయం లేకపోవడం తో ఇప్పుడు ఈ కార్యక్రమంతో పార్టీ నాయకులు, కార్య కర్తలతో పవన్ కళ్యాణ్ కలిసి ఉంటారు. ఈ నెల 30 వ తేదీ జనసేన మహా సభ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సభ ప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటలకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రసంగం ఉంటుంది.ఇప్పటికే సేనతో సేనాని కార్యక్రమ పోస్టర్ ను మంత్రి నాదెండ్ల మనోహర్ విడుదల చేశారు. పార్టీ విస్తృత స్థాయి సమావేశాలకు సంబంధించిన ఏర్పాట్లను నాదెండ్ల పరిశీలించారు. క్యాడర్ లో ఉన్న అసంతృప్తిని పోగొట్టడానికి, కొత్త నాయకత్వాన్ని ఆహ్వానించడానికి, పార్టీలో, ప్రభుత్వంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని జనసేన నేతలు చెబుతున్నారు. పవన్ కల్యాణ్ స్వయంగా హాజరయి క్యాడర్, ఇబ్బందులను విని వాటిని తొలగించే ప్రయత్నం చేస్తారని నమ్ముతున్నారు.

# రాయలసీమలో వజ్రాల వేట..

కర్నూలు, ఆగస్టు 26, రాయలసీమ ప్రాంతంలో కురిసిన వర్షాలు కర్నూలు, అనంతపురం జిల్లాల ప్రజల అదృష్టాన్ని పరీక్షించే సమయంగా మారాయి! ఖరీఫ్ సాగుతో పాటు ఇక్కడ వజ్రాల వేట కూడా జోరుగా సాగుతోంది. జొన్నగిరి, తుగ్గలి, పెరవలి మండలాల్లో వజ్రాలు దొరుకుతాయనే ప్రచారం ఎప్పటినుంచో ఉంది. ఈ వర్షాలకు భూమి తడిసి, విలువైన రాళ్లు పైకి తేలుతాయన్న మాటలతో.. స్థానికులు, వ్యాపారులు, ఇతర ప్రాంతాల నుంచి వజ్రాల వేటకు వస్తున్నారు."ఒక్క రాయి దొరికినా మీ అదృష్టమే మారిపోతుంది" అని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వ్యాపారవేత్త భరత్ పలోద్ అన్నారు. సాధారణ రైతులు కూడా కోటీశ్వరులైన కథలు ఈ ప్రాంతంలో ఎంతో మందికి స్ఫూర్తినిచ్చాయని ఆయన తెలిపారు. పలోద్ స్వయంగా 2018లో తొలి వజ్రాన్ని కనుగొన్నారు. ఈ ఏడాది మరొక వజ్రాన్ని రూ. 8 లక్షలకు అమ్ముకున్నానని చెప్పారు.సామాజిక కార్యకర్త దీపికా దుసకంటి గతంలో రూ. 5 లక్షల విలువైన వజ్రాన్ని అమ్మి, ఆ డబ్బుతో పేద పిల్లల చదువుకు సాయం చేసినట్లు గుర్తు చేసుకున్నారు."ఈసారి రూ. 10 లక్షల విలువైన వజ్రం దొరికింది. దీన్ని కూడా విద్యార్థుల కోసమే ఉపయోగిస్తాను," అని ఆమె తెలిపారు.వజ్రాలు దొరుకుతున్న వీడియోలు చూసి జొన్నలగిరికి వచ్చానని చిత్తూరుకు చెందిన రైతు గోదావరమ్మ చెప్పారు. "నేను ఆలస్యంగా వచ్చినా, వెతుకులాట కొనసాగిస్తాను. ఒక్కటి దొరికినా మా కుటుంబానికి సాయం అవుతుంది," అని ఆమె అన్నారు.కర్నూలు డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ.. కర్నూలు, అనంతపురం జిల్లాల్లో వజ్రాల గురించి అనేక కథలు ఉన్నాయన్నారు. "ప్రజలు పని కోసం వలస వెళ్లి, వర్షాకాలంలో తిరిగి వచ్చి వజ్రాల వేటలో పాల్గొంటారు. ఇంత పెద్ద మొత్తంలో వజ్రాల వేట సాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి నేరాలు నమోదు కాలేదు," అని ఆయన తెలిపారు. భూమిని తమదని చెప్పుకుని బయటివారిని అడ్డుకున్న సందర్భాలు ఉన్నప్పటికీ, పెద్దగా గొడవలు లేదా నేరాలకు సంబంధించిన సంఘటనలు జరగలేదని ప్రవీణ్ పేర్కొన్నారు.ఈ సీజన్‌లో చాలా విలువైన వజ్రాలు దొరికినట్లు వార్తలు రావడంతో మరింత ఉత్సాహం పెరిగింది. పెరవలి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి అనే కూలీకి దొరికిన వజ్రాన్ని స్థానిక వ్యాపారికి రూ. 15 లక్షలకు అమ్ముకున్నాడని సమాచారం. అనంతపురం జిల్లాలో 40 ఎకరాలకు పైగా భూమి ఉన్న పీ బజరంగలాల్, తన భూమిలో వజ్రాల వేటకు అభ్యంతరం లేదని చెప్పారు. చాలామందికి ఇక్కడ వజ్రాలు దొరికాయని, వారికి తాగునీరు, ఆహారం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. "ఈ వజ్రాలు ఇతరుల జీవితాల్లో సంతోషం తెస్తే, నేను పూర్తిగా మద్దతు ఇస్తాను," అని ఆయన అన్నారు.కర్నూలు జిల్లా మద్దికేర మండలానికి చెందిన శ్రీనివాసులు అనే రైతుకు రూ. 2 కోట్లు విలువ చేసే అరుదైన వజ్రం దొరికినట్లు, అది సిండికేట్‌కు చెందిన వ్యాపారులకు అమ్ముకున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ ఏడాది దొరికిన వజ్రాల్లో ఇదే అత్యంత విలువైనదని అధికారులు తెలిపారు. తుగ్గలి మండలం చింతలకొండ గ్రామంలో ప్రసన్న అనే మహిళ తన పొలంలో దున్నుతుండగా మెరిసే రాయి దొరికింది. దానిని స్థానిక వ్యాపారికి రూ. 13.5 లక్షలకు అమ్మింది. ఈ విషయం ఆమె కుటుంబానికే కాకుండా గ్రామంలోని అందరికీ ఆనందాన్ని ఇచ్చిందని గ్రామస్తులు తెలిపారు.జొన్నగిరి, పాగిదిరాయి, ఎర్రగుడి, ఉప్పర్లపల్లి వంటి ప్రాంతాల్లో వజ్రాల వేట వర్షాకాలంలో ఎక్కువగా ఉంటుంది. భారీ వర్షాల కారణంగా భూమిలోపల ఉన్న రాళ్లు బయటపడతాయని అంటూ ఉంటారు. అయితే చాలామంది ఖాళీ చేతులతోనే తిరిగి వెళ్తారు. అయినా అప్పుడప్పుడు దొరికే వజ్రాలు వేలాది మందికి స్ఫూర్తిని ఇస్తుంటాయి.కొన్ని సిండికేట్‌లు వజ్రం నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేసి, తక్కువ ధరకు కొనేందుకు ప్రయత్నిస్తాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిని ఎదుర్కోవడానికి కొంతమంది స్థానికులు ఆన్‌లైన్ వేలం లేదా సోషల్ మీడియాలో తమ వజ్రాలను యాడ్స్? రూపంలో పెట్టి మెరుగైన ధరలను పొందుతున్నారు. ఈ వ్యాపారంపై ప్రభుత్వం ఎలాంటి నిబంధనలను రూపొందించలేదు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఉన్నప్పుడు వజ్రాలకు ఎందుకు ఉండకూడదని పలువురు వంటి రైతులు ప్రశ్నిస్తున్నారు.ఈ వజ్రాల వేట శతాబ్దాల చరిత్రను కలిగి ఉంది. విజయనగర రాజుల ఖజానాలోకి రాయలసీమలో దొరికిన వజ్రాలు వెళ్లాయని జానపద కథలు చెబుతున్నాయి. ఈ వజ్రాల వేట కేవలం డబ్బు సంపాదించడం మాత్రమే కాకుండా, ఈ ప్రాంత ప్రజల జీవన శైలిలో ఒక భాగం అయింది. వలస వెళ్లిన కుటుంబాలు.. వర్షం పడగానే తిరిగి వచ్చి అదృష్టాన్ని పరీక్షించుకుంటాయి. అధికారులు దీనిని ఒక రకమైన "వజ్రాల వ్యవసాయం" అని పిలుస్తున్నారు. కఠినమైన భూభాగంలో, అదృష్టం, విశ్వాసం, పట్టుదలపై ఆధారపడిన ఈ వజ్రాల వేట, ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన సాంప్రదాయంగా కొనసాగుతోంది.

## యూరియా సరఫరాపై విజిలెన్స్ నిఘా

విజయవాడ, ఆగస్టు 26, ఏపీలో పలుచోట్ల యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇదే విషయంపై రాష్ట్ర వ్యవసాయశాఖ ఫోకస్ పెట్టింది. యూరియా కొరత రానివ్వకుండా చర్యలు చేపట్టామని వెల్లడించింది. విజిలెన్స్ నిఘా ఏర్పాటు చేశామని? జిల్లాల వారీ మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లో యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇరు ప్రభుత్వాలు కూడా యూరియా సరఫరా విషయంలో ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాయి. యూరియా కొరత లేకుండా తక్షణమే సరఫరా చేయాలని కోరుతున్నాయి.యూరియా సరఫరా విషయంలో రైతులెవరూ ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ తెలిపింది. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపింది. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని పేర్కొంది. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది.

క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టింది.

2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది.

గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి.

గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు.

యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది.డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగింది.

పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగింది.

యూరియా, ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ తాజాగా వెల్లడించింది. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని? దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు.రైతులకు మరింత భరోసా కల్పించేలా మార్క్ ఫెడ్ కు ఎరువుల కేటాయింపులను పెంచుతున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. అందుబాటులో ఉన్న ఎరువుల్లో ఇకపై 70 శాతం ఎరువులను మార్క్ ఫెడ్ కు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. బ్లాక్ మార్కెట్టుకు తరలించిన వారిపై కేసులు పెట్టాలని.. ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ ఆదేశించారు.

అలాంటి వారిపై కఠిన చర్యలు – సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.

## సీనియర్లే బెటర్...

కాకినాడ, ఆగస్టు 26, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఇప్పుడు సీనియర్ నేతల విలువ తెలిసి వచ్చినట్లుంది. జూనియర్ ఎమ్మెల్యేలతో పడుతున్న అవస్థలు చూసి సీనియర్లే నయం అనిపించేలా చంద్రబాబు మాటలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఎమ్మెల్యేలు వరస వివాదాలతో చిక్కుకోవడంతో పాటు అందులో ఎక్కువ మంది తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయిన వారు ఉండటంతో గతంలో లేని తలనొప్పులు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయన్న విషయం చంద్రబాబుకు అర్థమయినట్లుంది. అందుకే సీనియర్ నేతల విలువ ఆయనకు తెలిసిందని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. సీనియర్ నేతలకు ఉన్న అనుభవంతో పాటు వారికి ప్రజల్లో ఉన్న పట్టు ఈతరం నేతలకు లేకపోవడానికి అనేక కారణాలున్నాయని చంద్రబాబు గుర్తించారు.. ఒకసారి ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే తాను నియోజకవర్గానికి మోనార్క్ అయిపోయినట్లు వ్యవహరిస్తూ తన విజయం కోసం పనిచేసిన పార్టీ కార్యకర్తలను పట్టించుకోకుండా నియోజకవర్గంలో అన్ని విషయాల్లో వేలుపెడుతూ వివాదాల్లో చిక్కుకోవడంతో పాటు ఇగోలకు పోవడంతో పాటు, సోషల్ మీడియాలో వారి వ్యవహార శైలి కూడా పార్టీకి ఇబ్బందులను తెచ్చిపెడుతున్నాయి. ఇటీవల ఎమ్మెల్యేలు కొందరు ప్రొటోకాల్ తెలుసుకోకుండానే అధికారులతో ఎమ్మెల్యేలు వాగ్వాదానికి దిగుతుండటాన్ని కూడా ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు ప్రస్తావిస్తున్నారు. అలాంటి వివాదాలను గతంలో సీనియర్ నేతలు ఎవరికీ రాకపోవడాన్ని కూడా గుర్తుంచుకోవాలంటున్నారు. కొత్తతరానికి అవకాశమివ్వాలని... పార్టీకి కొత్త రక్తం కావాలని యువతకు పెద్దపీట వేయాలని, కొత్తతరానికి రాజకీయాల్లో అవకాశం కల్పించాలని తాను నిర్ణయం తీసుకుంటే.. కూటమి కారణంగా గెలిచిన ఎమ్మెల్యేలు గెలుపు తమదేనని విర్రవీగుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారంటున్నారు. ఇసుక, మద్యం విషయాల్లోనూ కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే ల నియోజకవర్గాల్లోనే రచ్చకెక్కడాన్ని ఆయన గుర్తు చేసుకుంటున్నారు. అనుభవం లేకుంటే పెద్దలను చూసి తెలుసుకోవాలి. పది కాలాల పాటు తాము ఆ నియోజకవర్గంలో గెలిచేందుకు అవసరమైన రోడ్ మ్యాప్ ను గెలిచిన రోజు నుంచి రూపొందించుకోవాల్సిన సమయంలో ఎమ్మెల్యేలు ఇలా వ్యవహరించడంతో చంద్రబాబుకు తత్వం బోధపడిందని తెలిపింది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు పార్టీకి అండగా నిలబడకపోగా, విపక్షాల విమర్శలపై స్పందించకపోగా, వివాదాలబారిన పడుతుండటం చంద్రబాబును పునరాలోచనలో పడిందనే చెప్పాలి.

## బంగాళాఖాతంలో అల్పపీడనం
## అధికార యంత్రాంగం అప్రమత్తం

విశాఖపట్నం బంగాళాఖాతంలో అల్పపీడనంతో ప్రభుత్వం అప్రమత్తం అయింది. అల్పపీడనం ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో పలుచోట్ల వర్షాలు పడనున్నాయి. ఇప్పటికే పలుచోట్ల వర్షాలు కురుస్తుండటంతో హోంమంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలి. లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో ఉండాలి. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సిద్ధంగా ఉండాలి. ప్రమాదకర హోర్డింగ్లు, కూలిన చెట్లను వెంటనే తొలగించాలని హోంమంత్రి ఆదేశించారు.

# పీ4 కిందకు 13 లక్షల కుటుంబాలు

విజయవాడ, ఆగస్టు 26, ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు."నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి" అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాను అనుకున్నదే చేస్తారు. దానిపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనక్కు తగ్గరు. తనకు అనుకూలమైన మీడియా వ్యతిరేకించినా తాను మాత్రం అనుకున్న దారిలోనే ముందుకు వెళతారు. అందులో పీ4 పథకం పై ఆయన ముందుకు వెళ్లడానికే నిర్ణయించుకున్నారు. ఎవరేమనుకున్నా.. ఎవరేం చెప్పినా తన ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయన్న నమ్మకంతో చంద్రబాబు ఉన్నారు. పేదరిక నిర్మూలన అంటే మొత్తం పేదరికం రూపుమాపడం కాదని, కనీసం వాళ్లు తమ కుటుంబాన్ని పోషించుకునే స్థోమతను కల్పించడమే తన ఉద్దేశ్యమని చెప్పకనే చెప్పుకొచ్చారు. ఇందుకోసం వెనక్కు తగ్గబోమని, పేదవాళ్ల కోసం మనసున్న వాళ్లు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన పదే పదే పిలుపు నిస్తున్నారు. గత ఉగాదికి పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు లాంఛనంగా ప్రారంభించారు. అయితే అప్పటి నుంచి పేదల కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శకులను కూడా ఎంపిక చేసుకుంటూ వెళుతున్నారు. తాను నియోజకవర్గాలను పర్యటించినప్పుడు కనీసం రెండు, మూడు బంగారు కుటుంబాలను గుర్తించే పనిగా పెట్టుకున్నారు చంద్రబాబు నాయుడు. ఇప్పటికే ఈ పథకం కింద దాదాపు పదమూడు లక్షల మంది బంగారు కుటుంబాలను ఎంపిక చేశారు. అలాగే మార్గదర్శకులుగా ఉండేందుకు దాదాపు 1.40 లక్షల మంది ముందుకు రావడం కూడా పథకం విజయవంతమవుతుందన్న నమ్మకంతో ఉన్నారు. వీరిలో ప్రవాసాంధ్రులతో పాటు పారిశ్రామికవేత్తలు కూడా ఉన్నారు. సంపద సృష్టించడమంటే పేదల ఇళ్లల్లో వెలుగు నింపడమేనని చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారు.

ఈ పథకం వల్ల కొన్ని కుటుంబాలయినా కూడు, గుడ్డ, నివాసానికి ఇబ్బంది లేకుండా ఉండగలిగితే సగం విజయం సాధించినట్లేనని నమ్ముతున్నారు. ఎంతమందికి అవకాశాలు కల్పించామన్నది కాకుండా వారు జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశాలు కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. దీనివల్ల పేదల కుటుంబాల్లో తొలుత మానసికంగా ధైర్యంవస్తుందని, తర్వాత వారు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవడమే కాకుండా పది మందికి ఉపయోగపడేలా తయారవుతారన్నది చంద్రబాబు ఆలోచన. ఈ మేరకు తన సొంత మీడియాలో విమర్శలు వచ్చినా లెక్క చేయడం లేదు. పీ4 పథకం ఖచ్చితంగా సక్సెస్ అవుతుందని ఆయన బలంగా విశ్వసిస్తున్నారు. మరి ఈ పథకం సక్సెస్ అయితే మాత్రం చంద్రబాబు నాలుగో పర్యాయంలో నూతన పథకంతో జనంలోకి వెళ్లినట్లే అనుకోవాల్సి ఉంటుంది.ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం.

బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం" అని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

పీ4 అంటే??

రాష్ట్రంలోని పేద కుటుంబాలను గుర్తించి సాధికారతను కల్పించటమే పీ-4 ప్రోగ్రాం ఉద్దేశ్యం.

సంపద అధికంగా ఉన్న ఫ్యామిలీలను మార్గదర్శులుగా ఉంటారు. వీరు అట్టడుగున ఉన్న ఫ్యామిలీలకు సపోర్టుగా నిలబడే దిశగా ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా గ్రామా, వార్డుల్లో నిర్వహించే సర్వే, గ్రామసభల ఆధారంగా ఎంపిక చేస్తున్నారు.

## లేడీ డాన్ అరుణ..
## పెరోల్ లో చేతులు మారిన 2 కోట్లు

నెల్లూరు, ఆగస్టు 26, అంతా శాఖాహారులే?.. కానీ? బుట్టలోని రొయ్యలు మాత్రం మాయం. ప్రస్తుతం రౌడీషీటర్ శ్రీకాంత్ పెరోల్ ఎపిసోడ్‌కు ఈ సామెత సరిగ్గా సరిపోతుందంటున్నారు పొలిటికల్ పండిట్స్. ఈ కేసుకు సంబంధించి పేర్లు బయటికి వచ్చిన నేతలంతా? మాకు సంబంధం లేదంటే మాకు లేదంటున్నారు. కానీ? పెరోల్ మాత్రం వచ్చింది, రచ్చ అయ్యాక మళ్లీ శ్రీకాంత్‌ని లోపలికి నెట్టారు. కానీ.. ఇక్కడ అసలు దోషులెవరన్నది బిగ్ క్వశ్చన్. ఒక హత్య కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్న, అంతకు ముందు కూడా నేర చరిత్ర ఉన్న వ్యక్తిని పెరోల్ మీద బయటికి తీసుకువచ్చి? అతనితో ఏం చేయిద్దామనుకున్నారన్నది మిలియన్ డాలర్ క్వశ్చన్. ఒక రౌడీషీటర్‌కు అసలు రెండు సార్లు పెరోల్ ఎందుకు ఇచ్చారు? ఈ ప్రభుత్వంలోని ఇద్దరు ఎమ్మెల్యేలు ఎలా సిఫారసు లేఖలు ఇచ్చారు? మానవతా దృక్పథంతో లెటర్ ఇచ్చామన్నదే వాళ్ల సమాధానమైతే? ఒక కరుడుగట్టిన నేరస్తుడి మీద అంత మానవత్వం ఎందుకు ప్రదర్శించాల్సి వచ్చింది? మా సిఫారసు లేఖలు రిజెక్ట్ అయ్యాయని ఎమ్మెల్యేలు చెబుతున్నారు సరే? మరి పెరోల్ వచ్చేలా పావులు కదిపింది ఎవరు? హోంశాఖలో ఉన్నతాధికారులు పావులు కదిపారా? ఇందులో అసలు హోం మంత్రి అనిత పాత్ర ఎంతవరకు? ఆమె పెరోల్‌కి అనుమతి ఇచ్చారా లేదా? ఈ మొత్తం ఎపిసోడ్‌కు సంబంధించి ఇలాంటి చాలా ప్రశ్నలకు సమాధానం రావాల్సి ఉంది. ఒకవేళ పెరోల్ వద్దని మంత్రి చెప్పి ఉంటే? ఆమె వద్దన్నా అదే డిపార్ట్‌మెంట్‌లో మినిస్టర్ మాట కాదని నేరస్తుడిని బయటికి తీసుకువచ్చింది ఎవరన్నది కూడా తేలాల్సి ఉంది.అసలు గూడూరు ఎమ్మెల్యే సునీల్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని పెరోల్ కోసం ఎవరు అప్రోచ్ అయ్యారన్న డౌట్స్ కూడా ఇప్పుడు పెరుగుతున్నాయట. శ్రీకాంత్ కుటుంబ సభ్యుల పేర్లను పైకి చెబుతున్నా? వాళ్ళని కూడా వెనక నుంచి ఏదో శక్తి డ్రైవ్ చేసిందన్న సందేహాలు పెరుగుతున్నాయి. శ్రీకాంత్ తండ్రి పెరోల్ కోసం తన దగ్గరకు వచ్చారని, అందుకే లెటర్ ఇచ్చానంటున్నారు కోటంరెడ్డి. అయినాసరే? తన సిఫారసు లేఖతో పెరోల్ రాలేదన్నది ఆయన వాదన. అదే నిజమనుకుంటే?. మరి పెరోల్ ఎలా వచ్చింది? తెర వెనక చక్రం తిప్పింది ఎవరన్నది మిస్టరీగా మారింది. ఒకవేళ శ్రీకాంత్ ప్రియురాలు నడిగంటి అరుణ పెరోల్ కోసం ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను అప్రోచ్ అయిఉంటే?. ఆమెతో వాళ్ళకున్న సంబంధాలేంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. వెనకున్న అదృశ్య శక్తి ఏదో?. శ్రీకాంత్‌ను పెరోల్ మీద బయటికి రప్పించి చేయకూడని పనులేవో చేయించాలనుకుందన్న చర్చ జరుగుతోంది పొలిటికల్ సర్కిల్స్‌లో. ఎమ్మెల్యేలు ఇద్దరూ పెరోల్ కోసం సిఫార్సు చేస్తే? విచారణ తరువాత హోమ్ మంత్రి అనిత వెనక్కి తగ్గారని, పెరోల్ అవసరం లేదని అన్నారని, ఆ తర్వాతే స్టోరీ మారిపోయిందన్నది ఇంకో వెర్షన్. హోమ్ మంత్రి తిరస్కరించిన వెంటనే? సీన్‌లోకి శ్రీకాంత్ లవర్?అరుణ ఎంటరైపోయి?.అనితతో చర్చలు జరిపిందన్న గుసగుసలు సైతం వినిపిస్తున్నాయి సచివాలయవర్గాల్లో. ఆ తర్వాతే పెరోల్ ఫైల్ ఉన్నతాధికారుల దగ్గరకు వెళ్ళి ఒకే అయిందని చెప్పుకుంటున్నారు. ఇక్కడే ఒక పెద్ద డౌట్ వస్తోందట అందరికీ. అసలు పెరోల్‌కు హోమ్ మంత్రి అనుమతి ఇచ్చారా? లేదా అన్నదే ఆ అనుమానం. మంత్రే పెరోల్‌కు రికమండ్ చేశారా? లేక ఫైల్ ఆమె దగ్గరి నుంచి వెళ్ళిపోయాక దాన్ని ఆసరా చేసుకుని? డిపార్ట్‌మెంట్‌లో ఉన్నతాధికారులు చక్రం తిప్పారా అన్న విషయంలో క్లారిటీ రావాల్సి ఉంది.అదే నిజమైతే? రౌడీ షీటర్ పెరోల్‌కు తెర వెనక నుంచి సహకరించిన ఆ పోలీసు అధికారులెవరో తేలాల్సి ఉంది. ఇందులో? ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలున్నాయి? ఏ పనిమీద నేరస్తుడిని బయటకొచ్చారన్న చర్చ ఇప్పుడు ఏపీ పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సైతం తీవ్ర స్థాయిలో జరుగుతోంది. ఈ వ్యవహారంపై ముందు ఎవరూ మట్లాడొద్దని ఎంత కట్టడి చేసినా? పోలీస్ వర్గాల్లో కూడా చర్చ ఆగడం లేదు. హోమ్ శాఖలోని కీలక అధికారి, అలాగే? ప్రభుత్వంలోని అత్యంత ఉన్నతాధికారి నేతృత్వంలోనే పెరోల్ మంజూరైందన్న ప్రచారం జోరుగా జరుగుతోంది సచివాలయ వర్గాల్లో. ఆ పెద్ద ఉన్నతాధికారి హోమ్ శాఖ అధికారిని తన ఛాంబర్‌కు పిలిపించుకుని మరీ? పెరోల్ ఇమ్మన్నట్టు చెప్పుకుంటున్నారు. ఆ స్థాయిలో వచ్చిన రికమండేషన్ కారణంగానే? ఆఘమేఘాల మీద ఫైల్ కదిలి రౌడీ షీటర్ బయటికి వచ్చాడని మాట్లాడుకుంటున్నారు. ఆ? పెద్ద ఉన్నతాధికారికి, శ్రీకాంత్ లవర్ అరుణకు మధ్య అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యేలు రికమండ్ చేశాక పెరోల్ ఫైల్..ముందుకు వెళ్ళింది. కానీ? హోమ్ మంత్రి విచారణ తర్వాత ఆగింది. అదే సమయంలో ఉన్నతాధికారులు ఎంటర్ అయ్యారని, దీనికి సంబంధించి దాదాపు 2 కోట్ల రూపాయలు చేతులు మారాయన్న ప్రచారం ఉంది. అదే నిజమైతే? ఆ డబ్బు ఎవరికి చేరింది? ఇందులో హోమ్ మంత్రి, ఇతర అధికారుల పాత్ర ఎంత అన్న విషయమై హాట్ హాట్ చర్చ జరుగుతోంది. ప్రభుత్వంలో ఉన్న పెద్ద అధికారి పాత్ర ఇందులో ఉన్నట్టు వాసన రావడంతో? ఇటు సర్కార్ పెద్దలు కూడా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారట. మరింత లోతుగా అధ్యయనం చేస్తున్నట్టు తెలిసింది. మొత్తం మీద ఒక రౌడీ షీటర్‌కు పెరోల్ వ్యవహారం ఇప్పుడు ఏకంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయాన్ని కూడా షేక్ చేస్తోంది.

## సెకండరీ టారిఫ్ లు

ముంబై, ఆగస్టు 26, దేశంలోని 140 కోట్ల ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, 'బెస్ట్ డీల్' ఉన్న చోట నుంచే చమురు కొనుగోలును భారత్ కొనసాగిస్తుందని రష్యాలోని భారత రాయబారి వినయ్ కుమార్ స్పష్టం చేశారు.రష్యా నుంచి చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై డోనల్డ్ ట్రంప్ 25 శాతం పెనాల్టీతో కలిపి విధించిన 50 శాతం టారిఫ్‌ల అమలుకు కొన్ని రోజుల ముందు వినయ్ కుమార్ ఈ ప్రకటన చేశారు.రష్యాపై ఆర్థిక ఒత్తిడి తీసుకురావడానికి, యుక్రెయిన్‌తో యుద్ధం ఆపేలా ఒత్తిడి పెంచడానికి భారత్‌పై ట్రంప్ సెకండరీ టారిఫ్‌లు (నేరుగా రష్యాపై కాకుండా, ఆ దేశంతో వ్యాపారం చేసే ఇతర దేశాలపై సుంకాలు విధించడం) విధించారని సోమవారం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అన్నారు.ఈ యుద్ధం మొదలైనప్పటి నుంచి రష్యా చౌక ముడి చమురును భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకోవడంతో భారత్, అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. వాణిజ్య ఒప్పందం చర్చలు కూడా దీనివల్ల ప్రభావితమయ్యాయి.భారత చమురు దిగుమతుల్లో రష్యా క్రూడాయిల్ వాటా 2021లో 3 శాతం ఉండగా, 2024లో 35-40 శాతానికి పెరిగింది.రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల యుక్రెయిన్‌పై యుద్ధానికి రష్యాకు నిధులు సమకూరేందుకు భారత్ సహకరిస్తోందంటూ అమెరికా ఆరోపిస్తోంది. ఈ ఆరోపణను భారత్ ఖండిస్తోంది.భారత వాణిజ్యం, మార్కెట్ అంశాలపై అధారపడి ఉందని, దేశ ప్రజల ఇంధన భద్రతకే కట్టుబడి ఉందని సోమవారం రష్యా న్యూస్ ఏజెన్సీ టాస్‌తో వినయ్ కుమార్ అన్నారు.భారత్‌పై ట్రంప్ సెకండరీ టారిఫ్‌ల విధింపు 'అన్యాయం, అహేతుకం, అసమంజసం' అని ఆయన పునరుద్ఘాటించారు.రష్యా క్రూడాయిల్‌ను భారత్ కొనుగోలు చేయడాన్ని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ గట్టిగా సమర్థించారు. ఆ తర్వాత కొన్ని గంటల వ్యవధిలోనే వినయ్ కుమార్ నుంచి ఈ ప్రకటన వచ్చింది.

# ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు, ప్రభుత్వ విప్ ఆది.

**మహా మంటపం పరిధిలోని ప్రధాన ఆలయ అభివృద్ధి పనులు ప్రాధాన్యతతో పూర్తి చేస్తాం.**

**ఆలయ పునర్నిర్మాణ సమయంలో నిరంతరాయంగా స్వామి వారికి కొనసాగనున్న సేవలు.**

**రాజన్న ఆలయాభివృద్ధి, విస్తరణను వివరిస్తూ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** ఆగమశాస్త్రం ఆధారంగా ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులు చేపట్టడం జరుగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వేములవాడ ఆలయ ప్రాంగణం ఓపెన్ స్లాబ్ హాల్ నందు రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణను వివరిస్తూ నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆర్కిటెక్చర్ ( వాస్తు శిల్పి ) సూర్యనారాయణ మూర్తి వివరించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి ప్రణాళికను భక్తులకు, ప్రముఖులకు పారదర్శకంగా తెలియజేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజులలో పెరిగే భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి ప్రణాళికను డీజీపీఎస్ డ్రోన్ సర్వే ఆధారంగా తయారు చేసామని తెలిపారు. మహాశివరాత్రి, సమ్మక్క సారలమ్మ జాతర వంటి సమయాలలో పార్కింగ్ సమస్య ఉత్పన్నం కాకుండా జగిత్యాల రోడ్డు వైపు 20 ఎకరాలు ముందుగానే గుర్తించి పెట్టామని తెలిపారు.

చారిత్రక ప్రాధాన్యత, పౌరాణిక ప్రాధాన్యత ఉన్న ఉప ఆలయాలు యధావిధిగా కొనసాగుతాయని, ఆలయ విస్తరణ అభివృద్ధి పనులను ఆకమశాస్త్రం ప్రకారం చేపట్టడం జరుగుతుందని, శృంగేరి పీఠం అనుమతితో ఎటువంటి పొరపాట్లు జరగకుండా పక్క ప్రణాళిక తయారు చేశామని తెలిపారు.

రాజన్న ఆలయ ముందు రావిచెట్టు, నాగిరెడ్డి మండపం, దక్షిణామూర్తి, సుబ్రహ్మణ్యస్వామి, ఆంజనేయస్వామి, రాజగోపురం యధావిధిగా కొనసాగుతూ చుట్టూ మహా మంటపనిర్మానం ఉంటుందని, కోటిలింగాల మండపం పూర్తిస్థాయిలో పునర్నిర్మిస్తామని, అక్కడ వీరభద్రుడు యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు.

ఆలయ విస్తరణ 4.6 ఎకరాలలో ఉంటుందని, మాస్టర్ ప్లాన్ డెవలప్మెంట్ ఏరియా 33 ఎకరాల వరకు ఉంటుందని అన్నారు. ఆలయ విస్తీర్ణంలో షాపులు కోల్పోయే వారికి భవిష్యత్తులో కేటాయించాలని హరిహర షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇటీవల ఆలయ రోడ్డు విస్తరణ పనులు మొదలయ్యాయి అని అన్నారు.

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి 110 కోట్లకు టెండర్ పిలిచామని, వీటిలో ఆలయ విస్తీర్ణకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొదటి విడత కింద 76 కోట్ల రూపాయలు, అన్నదాన సత్రం నిర్మాణానికి 35 కోట్ల కేటాయించడం జరిగిందని,2025-26 ఆర్థిక సంవత్సరంలో రెండవ విడత కింద ?285 కోట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఆలయంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కైకరియా సేవలు, ఏకాంత, ఇతర సేవలు యధావిధిగా నిరంతరాయంగా, కొనసాగుతాయని, మహా మంటప నిర్మాణం పూర్తి చేసిన తర్వాత కుంభాభిషేకం చేసి త్వరగా స్వామి దర్శనం భక్తులకు కలిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు జరిగే సమయంలో వేములవాడ క్షేత్రంలో భీమేశ్వర ఆలయంలో భక్తులకు దర్శనము ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఆలయ విస్తరణలో భాగంగా 30 మంది మీడియా మిత్రులు కూర్చునే విధంగా మీడియా పాయింట్, ఆరు పడకల ఆసుపత్రి ఉండేలా చూడాలని ప్రభుత్వ విప్ వాస్తు శిల్పి కి సూచించారు. ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ ఆలయ పున్న నిర్మాణం ప్రణాళికను తెలియజేస్తూ, ప్రజలకు ఉన్న సందేహాలు, అపోహలను తొలగించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఆగమశాస్త్రం ప్రకారం అభివృద్ధి ప్రణాళిక తయారు చేశామని అన్నారు. వేములవాడ ఆలయ నిర్మాణాలు వాస్తు ప్రకారం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఆలయ రోడ్డు విస్తరణ భూసేకరణ పూర్తి చేసామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం మరో 36 గుంటల భూమి సేకరణకు చర్యలు చేపడతామని తెలిపారు.

సమావేశానంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, దేవాదాయశాఖ సలహాదారుడు గోవిందు హరి, ఆలయ ఇన్చార్జ్ ఈవో రాదాబాయి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, ప్రజలు, పురోహితులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30 న సంచార జాతుల సదస్సు

అమలాపురం దేశంలో మను ధర్మం, సంస్కృతి బ్రతికి ఉందంటే సంచార జాతులు కారణమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. ఆగస్టు 30వ తేదీన 'స్ఫూర్తి' పేరుతో విజయవాడలో సంచార జాతుల సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు మాధవ్ తెలిపారు. మొదటి స్వతంత్ర సంగ్రామంలో వీరి పాత్ర ఎనలేనిదని మాధవ్ కొనియాడారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సారథ్యం' సమావేశానికి ముఖ్య అతిథిగా మాధవ్ హాజరై ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో ప్రపంచ దేశాల్లో భారత దేశ పేరు ప్రఖ్యాతలు మారుమ్రోగుతున్నాయన్నారు. మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో ముందుకు దూసుకెళుతోందని మాధవ్ పేర్కొన్నారు. అంతకు ముందు అమలాపురం గడియార స్తంభం సెంటర్ నుండి కాపు కళ్యాణ మండపం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీ వేమా తదితరులు పాల్గొన్నారు.

# బై పోల్ మూడ్ లోకి గులాబీ దళం

హైదరాబాద్, ఆగస్టు 26,బీఆర్ఎస్ బై పోల్ మూడ్‌లోకి వచ్చేసిందా? అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టిందా? ఎప్పుడు సైరన్ మోగినా మేము సై అంటూ సిద్ధమైపోతోందా? అసలిప్పుడు ఎందుకు హడావిడి చేస్తోంది కారు పార్టీ? ఏ ఉప ఎన్నికల కోసం సిద్ధమవుతోంది. జూబ్లీహిల్స్ తప్ప మిగతా చోట్ల ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉందా? గులాబీ లెక్కలేంటి? 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీ ఫామ్ మీద గెలిచి? తర్వాత కాంగ్రెస్‌లోకి జంప్ అయిపోయారు పది మంది ఎమ్మెల్యేలు. వాళ్ళ మీద అనర్హత వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్‌ని కోరింది బీఆర్ఎస్. ఆ పోరాటంలో భాగంగా సుప్రీం కోర్ట్ దాకా వెళ్ళింది. తాజాగా వచ్చిన తీర్పు తమకు అనుకూలంగా ఉన్నట్టు భావిస్తున్నారు గులాబీ నేతలు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సంగతిని మూడు నెలల్లోగా తేల్చమని స్పీకర్‌కు సూచించింది సుప్రీమ్ కోర్ట్. అందులో భాగంగా కొందరు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు కూడా ఇచ్చినట్టు చెబుతున్నారు బీఆర్ఎస్ లీడర్స్. మరి కొంత మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలు కూడా త్వరలో నోటీసులు అందుకోబోతున్నారంటూ ప్రచారం చేస్తున్నారు. ఇదంతా చూస్తుంటే? వాళ్ళ మీద ఖచ్చితంగా అనర్హత పడుతుందని కారు పార్టీ గట్టిగా నమ్ముతున్నట్టుందని అంటున్నారు పరిశీలకులు. నిజంగానే అనర్హత వేటు పడితే.. ఆ పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు రావడం ఖాయం. అవి కూడా ఎంతో దూరంలో లేవని, జూబ్లీహిల్స్ బైపోల్‌తో పాటే జరుగుతాయని నమ్ముతోందట కారు పార్టీ అధిష్టానం. అందుకే ఆయా నియోజకవర్గాల మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టబోతున్నట్టు సమాచారం.పార్టీ మారిపోయిన ఎమ్మెల్యేలకు ప్రత్యామ్నాయ నేతల్ని సిద్ధం చేసే కార్యక్రమం మొదలైపోయిందట. అందులో భాగంగానే? గెలుపు గుర్రాల కోసం అన్వేషణ మొదలైనట్టు తెలిసింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ గాలి వీచినా?. ఆయా నియోజకవర్గాల్లో తమ పార్టీ గెలిచింది కాబట్టి?.ఇప్పుడు ఉప ఎన్నికలంటూ జరిగితే? తిరిగి దతమ ఖాతాలోనే పడిపోతాయన్నది బీఆర్ఎస్ పెద్దల నమ్మకం అట. ఈసారి టిక్కెట్స్‌ను అధిష్టానానికి దగ్గరగా ఉన్న వాళ్లకి, గెలిచాక కూడా పక్క చూపులు చూడని వాళ్ళకు ఇవ్వాలనుకుంటున్నట్టు తెలుస్తోంది. పది నియోజకవర్గాల్లో అలాంటి వాళ్ళు ఎవరున్నారని వెదుకుతున్నారట. శేరిలింగంపల్లిలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పటాన్‌చెరులో ఆదర్శ్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య, ఖైరతాబాద్ నుంచి మన్నే గోవర్ధన్ రెడ్డి, రాజేంద్రనగర్‌లో సబితా ఇంద్రారెడ్డి కుమారుడు కార్తీక్ రెడ్డి, జగిత్యాలలోఎమ్మెల్సీ ఎల్ రమణ, బాన్సువాడ నుంచి ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, గద్వాలలో హనుమంతు నాయుడు లేదా కాంగ్రెలో ఉన్న వారిని లాక్కునే అవకాశం ఉందని అంటున్నారు.ఇక భద్రాచలంలో రేగా కాంతారావుకు, చేవెళ్ల నుంచి కొత్త వారికి టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇక వీళ్లు మాత్రమే కాకుండా? ఉప ఎన్నికలంటూ జరిగితే ఆ టైంకి కాంగ్రెస్ నుంచి గానీ లేకుంటే వేరే పార్టీల నుంచి బలమైన నాయకులు ఎవరైనా ఆసక్తిగా ఉంటే వాళ్ళనుగాని చేర్చుకుని గెలిపించుకునేలా ప్లాన్ చేస్తోందట బీఆర్ఎస్ అధిష్టానం. వాళ్ళు ఊహిస్తున్నట్టుగా?ఒకవేళ ఈ 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరిగితే మాత్రం? ఆ ఫైట్ అసెంబ్లీ సాధారణ ఎన్నికల్ని మించి పోతుంది. అందుకే ఇప్పటి నుంచే ప్రత్యేక దృష్టి పెడుతున్నారట. నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించుకుంటూ? అక్కడ ఇన్చార్జ్‌లను నియమిస్తూ? క్యాడర్ ను ఉత్తేజపరచాలని చూస్తున్నారట.

# విజయ్ కు నెటజన్లు సెటైర్లు

చెన్నై, ఆగస్టు 26, (న్యూస్ పల్స్) త్వరలో తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఇప్పటికే ఆ రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం నెలకొంది. ప్రధాన పార్టీలు ఇప్పటికే పరోక్షంగా ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టాయి. అధికార డిఎంకె సోషల్ మీడియాలో గొప్పగా ప్రచారం చేసుకుంటున్నది. భారీగానే సభలు పెడుతూ హంగామా సృష్టిస్తున్నది. మరోవైపు బిజెపి కూడా తగ్గేది లేదు అన్నట్టుగా ప్రచారం మొదలుపెట్టింది. కాంగ్రెస్ డిఎంకెలో భాగస్వామ్య పార్టీ కాబట్టి.. డీఎంకే నిర్వహిస్తున్న సభల్లో పాల్గొంటున్నది. ఇక ఇటీవల టీవీకే పేరుతో పార్టీ పెట్టిన సినీ నటుడు విజయ్.. తన పార్టీ కార్యక్రమాలను వేగవంత చేసారు. ఇటీవల మధురైలో మానాడు పేరుతో భారీ సభ నిర్వహించారు. ఈ సభకు లక్షలలో జనం తరలివచ్చారు.తమిళనాడు రాజకీయాలను మార్చేస్తానని.. అధికారం కోసం అడ్డదారులు తొక్కనని.. సొంతంగానే అధికారంలోకి వస్తామని.. ప్రజలకు అలవికాని హామీలు ఇచ్చి మోసం చేయలేనని విజయ్ ప్రకటించారు. తమిళనాడు అభివృద్ధికి.. తమిళనాడు ఉన్నతి కి ఏం చేయాలో తనకు తెలుసని విజయ్ పేర్కొన్నారు. విజయ్ నిర్వహించిన సభకు భారీగా జననం రావడంతో టీవీకే పార్టీ కార్యకర్తల్లో ఆనందం వెల్లి విరుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆ పార్టీలోకి ఇతర పార్టీల నుంచి నాయకులు చేరిపోతున్నారు. ఇది ఎంతవరకు తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేస్తుంది.. విజయ్ ముఖ్యమంత్రి అవుతారా.. అనే విశ్లేషణలు అక్కడి రాజకీయాలలో జోరుగా సాగుతున్నాయి. ఇది ఎంతవరకు వాస్తవరూపం దాల్చుతుందో తెలియదు గానీ.. మధురై మానాడుకు సంబంధించిన ఓ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.

మధురై మానాడులో భారీగా జనం రావడంతో విపరీతంగా ప్లాస్టిక్ పేరుకుపోయింది.

కుర్చీలను ఎక్కడికక్కడే విరగొట్టారు. ప్లాస్టిక్ బాటిల్స్ తో మానాడు జరిగిన ప్రాంతం మొత్తం అత్యంత దుర్గంధపూరితంగా మారింది. ఫ్లెక్సీలు.. విరిగిన కటౌట్లు? ఆహార ప్యాకెట్లు.. తెగిన పాదరక్షలు.. ఇంత చెత్తతో ఆ ప్రాంతం మొత్తం డంపింగ్ యార్డ్ ను తలపిస్తోంది. దీనికి సంబంధించిన వీడియోలను డీఎంకే పార్టీ నాయకులు సోషల్ మీడియాలో సర్కులేట్ చేస్తున్నారు.. తమిళనాడులో తర్వాత మారుద్దువు గాని.. ముందు ఈ చెత్త సంగతి ఏమిటంటూ సోషల్ మీడియాలో నెటిజన్లు విజయ్ ని ఉద్దేశించి ప్రశ్నిస్తున్నారు.

# ప్రపంచ యూత్ ఛాంపియన్ షిఫ్ విజేతగా చికిత

**- భారత తొలి అర్చరి క్రీడాకారిణి గా చికిత రికార్డు**

**- భారత్ కు తొలి బంగారు పథకం అందించిన జిల్లా వాసి**

**- పలువురు క్రీడాకారుల అభినందనలు**




పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థి తానిపర్తి చికిత తన అద్భుతమైన ప్రతిభతో అర్చరీ పోటీలో పాల్గొని దేశం గర్వించదగ్గ స్థాయిలో యూత్ చాంపియన్ షిప్ కైవసం చేసుకుంది. మన దేశంలో ఈ ఘనత సాధించిన మొదటి క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించి మన జిల్లాకు గర్వం కారణం. వివరాల్లోకి వెళ్ళితే ఇటీవల కెనడాలో జరిగిన అర్చరి క్రీడా పోటీల్లో తానిపర్తి చికిత పాల్గొని ప్రపంచ స్థాయి విజేతగా నిలిచి భారత దేశ కీర్తిని నిలబెట్టింది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత అర్చరి క్రీడాకారిణిగా రాణించి భారత తొలి క్రీడాకారిణిగా చరిత్ర సృష్టించింది. సుల్తాన్ పూర్ గ్రామంలో వ్యవసాయం చేసుకునే తానిపర్తి శ్రీలత - శ్రీనివాస్ రావు దంపతుల కూతురు చికిత, కుమారుడు యస్వంత్ లు ఉన్నారు. చికిత కరీంనగర్ ఉమ్మడి జిల్లా నగునూరులోని ఎస్ పిఆర్ పాఠశాలలో 10 వ తరగతి, పెద్దపల్లి జిల్లా గర్రెపల్లిలో




ఇంటర్మీడియట్, పంజాబ్ లోని ఎల్ పి యూనివర్ సిటీ లో డిగ్రీ చదువుతున్నది. బాల్యం నుంచి చదువుతో పాటు క్రీడాల పట్ల మక్కువ పెంచుకోని అర్చరి పోటీలు జరుగుతున్నపుడు, నేరుగా చూడడంతో పాటు టివిల్లో చూసి ఆ క్రీడాపట్ల ఆసక్తి పెంచుకుంది. ఎలాగైనా ఈ విల్లు క్రీడాను నేర్చుకొని ఉన్నత స్థాయిలో రాణించాలని పట్టుదలతో కరీంనగర్ లోని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో శిక్షణ పొందింది. కృషి పట్టుదలతో అర్చరి క్రీడలో నైపుణ్యం పొంది రెండు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రజత, కాంస్య పథకాలను సాధించింది. ఈ ఏడాదిలో జరిగిన ఆసియా కప్ పోటీల్లో పాల్గొని నాలుగో స్థానంలో నిలిచి త్రుటిలో పత కాన్ని కోల్పోయింది. కాగా ఈనెల 24న కెనడాలో జరిగిన ఆర్చరీ ప్రపంచ ఛాంపియన్షిప్ కాంపౌండ్ విభాగం అండర్ - 21 లో ప్రత్యర్థులను మట్టికరిపించి బంగారు పతకం సాధించి విశ్వ విజేతగా నిలిచింది. అర్చరి క్రీడా విభాగంలో భారత్ కు తొలి బంగారు పథకాన్ని సాధించి దేశ ప్రతిష్ట ను ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన చికితను దేశ ప్రజలు అభినందిస్తున్నారు. అలాగే ఓ మారుమూల గ్రామమైన సుల్తాన్ పూర్ బిడ్డ చికిత వల్ల ప్రపంచ దేశాల్లో నిలిచిందని గ్రామ ప్రజలు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు. కాగా అదే కుటుంబంలోని చికిత సోదరుడు యశ్వంత్ అర్చరి క్రీడాలో జాతీయ స్థాయిలో రానిస్తూ జిల్లా, మండలానికి గుర్తింపు తీసుకు వస్తున్నారు. క్రీడా కోటలో యస్వంత్ బాసర లోని త్రిపుల్ ఐటిలో సీట్ సాధించి విద్యా ను అభ్యశిస్తున్నాడు. గ్రామాల్లోకి ఇలాంటి ఆణిముత్యాలను వెతికి మరింత మందిని ప్రోత్సహించాలని పలువురు కోరుతున్నారు.

## భారీగా తగ్గనున్న ధరలు

హైదరాబాద్, ఆగస్టు 26, ఈ సారి ప్రజలు డబుల్ దీపావళి జరుపుకుంటారని స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రధాని మోదీ అన్నారు. జీఎస్టీ విధానంలో కీలక సంస్కరణలు తీసుకొస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 3, 4 తేదీల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశం కానుంది. ఈ సమావేశంలో వివిధ వస్తువులు, సేవలపై పన్ను రేట్లను తగ్గించడంపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తీసుకునే ముఖ్యమైన నిర్ణయాలు ప్రజలకు భారీ ఊరటనిచ్చే అవకాశం ఉంది.సిమెంట్‌పై జీఎస్టీ తగ్గింపు: సిమెంట్‌పై ప్రస్తుతం ఉన్న 28శాతం జీఎస్టీ రేటును 18శాతానికి తగ్గించే ప్రతిపాదన పరిశీలనలో ఉంది. ఈ తగ్గింపు నిర్మాణ రంగానికి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఊతమిస్తుంది. వినియోగదారులకు కూడా ఇళ్ల నిర్మాణం మరింత చౌకగా మారే అవకాశం ఉంది.: వ్యక్తులు కొనుగోలు చేసే టర్మ్ ఇన్సూరెన్స్, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నాకి తగ్గించే ప్రతిపాదన కూడా కౌన్సిల్ ముందుకు రానుంది. ఈ చర్య ఆరోగ్య బీమాను ప్రోత్సహించి, దేశంలో బీమా పరిధిని పెంచేందుకు తోడ్పడుతుంది. ప్రస్తుతం మధ్యస్థం నుండి హై-ఎండ్ సెలూన్‌లపై విధించే 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించవచ్చని భావిస్తున్నారు. ఈ మార్పు సాధారణ ప్రజలకు సెలూన్ సర్వీసులను మరింత అందుబాటులోకి తీసుకొస్తుంది ఆహార, వస్త్ర వస్తువులన్నింటినీ 5శాం పన్ను శ్లాబ్‌లోకి తీసుకురావాలని ప్రతిపాదించారు. ఇది ఆహార, వస్త్ర పరిశ్రమలలో వర్గీకరణ సమస్యలను తొలగించి, పన్ను విధానాన్ని మరింత సులభతరం చేస్తుంది.కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో జీఎస్టీ వ్యవస్థను పూర్తిగా పునఃపరిశీలించే అవకాశం ఉంది. వివిధ పన్ను శ్లాబ్‌లను కేవలం రెండు ప్రధాన శ్లాబ్‌లుగా ఏకీకృతం చేయాలని కౌన్సిల్ భావిస్తోంది. కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40శాతం పన్ను కొనసాగించవచ్చు.ఈ ప్రతిపాదనలు జీఎస్టీ వ్యవస్థను సరళీకృతం చేసి, పన్ను విధానంపై ఉన్న గందరగోళాన్ని తగ్గించడానికి ఉపయోగపడనున్నాయి. అయితే పశ్చిమ బెంగాల్ వంటి కొన్ని రాష్ట్రాలు 40శాం పన్ను పరిమితిని మరింత పెంచాలని కోరాయి. కానీ అధికారులు ఇది చట్టపరమైన సవరణలను కోరుతుందని, ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. 8ఏళ్ల క్రితం జీఎస్టీ అమల్లోకి వచ్చినప్పటి నుంచి పన్ను వ్యవస్థను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, వినియోగదారులకు, ప్రభుత్వానికి ప్రయోజనం కలిగేలా సమతుల్యం చేయడానికి ఈ సమావేశం ఒక ముఖ్యమైన వేదిక కానుంది. ఈ నిర్ణయాలన్నీ అమలైతే, ప్రజలకు ధరల భారం తగ్గే అవకాశం ఉంది

# యాప్ లో అప్ లోడ్ చేస్తే రూ. 8100

అదిలాబాద్, ఆగస్టు 26,ఈ ఏడాది మీరు పత్తి సాగు చేస్తున్నారా..? అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాల్సిందే. రైతులందరూ మద్దతు ధర అందుకునేందుకు? కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా? కపాస్ కిసాన్ అనే యాప్ తీసుకొచ్చింది. పత్తి వేసిన రైతులు.. వారు పేర్లను సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు ఈ యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అలా ఎంట్రీ చేసుకున్న వారు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోలు కేంద్రాల్లో పత్తి పంటను అమ్ముకోవచ్చు. ఈ మేరకు మార్కెటింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ యాప్ గురించి సమాచారం? దీన్ని మీరు ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీకు తెలియకపోతే మీ పిల్లలను అడిగే చెబుతారు లేదా అధికారులను అయినా సంప్రదించచ్చు. ఆ తర్వాత యాప్‌లో ఆధార్ కార్డు, మీ భూమి రికార్డులు, పత్తి పంటకు సంబంధించి రెవిన్యూ శాఖ వారి ఇచ్చిన రికార్డును అప్‌లోడ్ చేయాలి. ఇలా చేయడం ద్వారా.. దేశవ్యాప్తంగా పత్తి రైతులు ఎందరున్నారు..? పత్తి పంట విస్తీర్ణం ఎంత అనే వివరాలు అన్నీ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వద్ద రికార్డ్ అవుతాయి. మీకు మద్దతు ధర అందాలంటే.. వచ్చే నెలా ఆఖరులోపు యాప్‌లో రికార్డు చేయడం మార్చిపోవద్దు.ఈ ఏడాది పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కపాస్? కిసాన్? యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు.. పత్తిని అమ్మే సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాలి.

# దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**త్వరలో రూ.33 కోట్ల చేనేత రుణాల మాఫీ**

**ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ఒక్కో హామీ అమలు**

**సిరిసిల్ల కే కన్వెన్షన్ హాల్ లో నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి తుమ్మల**

**హాజరైన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్, ఎస్పీ**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు -26: (ప్రజాబలం ప్రతినిధి )**దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దు తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నేతన్న పొదుపు, నేతన్న బీమా పథకాల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా ఉన్న బకాయిలను ప్రజా ప్రభుత్వం విడుదల చేస్తుందని అన్నారు. నేత కార్మికుల కోరిక మేరకు లక్ష రూపాయల రుణ మాఫీ వర్తింప చేస్తున్నామని, 33 కోట్ల చేనేత రుణాలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో మాఫీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. వేములవాడలో నూలు డిపో ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 2500 మెట్రిక్ టన్నుల నూలు 100 సోసైటీలకు సరఫరా చేయడం జరిగిందని వెల్లడించారు. నేతన్న చేయూత, నేతన్న పొదుపు, నేతన్న బీమా వంటి అనేక పథకాల బకాయిలను జమ చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికరంగా ఉన్నా పేద ప్రజలపై పన్నుల భారం మోపకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీ అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, ఉచిత ప్రయాణానికి 6680 కోట్ల రూపాయలు చెల్లించిందని, మహిళలకు 200 కోట్ల జిరో టికెట్లు జారీ చేశామని, మనల్ని చూసి పక్క రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాయని అన్నారు.

సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలతో దేశంలో 2 కోట్ల 80 లక్షల ట్రిప్ టన్నుల ధాన్యం పండిస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని మంత్రి తెలిపారు. దేశానికే తెలంగాణ రాష్ట్రం మోడల్ గా నిలిచిందని అన్నారు. 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని, మహిళలకు 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రెండు లక్షల రైతు రుణమాఫీ పూర్తి చేసామని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు జమ చేసామని, అన్ని రకాల పరిశ్రమలు, గృహ అవసరాలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వస్త్ర పరిశ్రమలు ఆధునిక సాంకేతికతను పెంచేందుకు హ్యాండ్లూమ్ యూనివర్సిటీ (ఐ.ఐ.ఐహెచ్.టి) ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. మహిళలు గౌరవంగా స్వీకరించేలా నాణ్యమైన చీరలు తయారు చేయాలని 450 రూపాయలు ఒక్క చీర పై ఖర్చు చేస్తూ 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు రెండు చీరలు చొప్పున పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, చేనేత పవర్ రూం కార్మికులను ఆదుకోవాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ఆర్థిక స్థితిగతులను బాగు చేస్తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. విద్య పై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. 6 నుంచి ఇంటర్ వరకు సంక్షేమ గృహాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ధార్మిక కార్మిక క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. నేత కార్మికుల కష్టాలు తీర్చేందుకు ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని అన్నారు.

వస్త్ర పరిశ్రమలో 352 కోట్ల రూపాయల బకాయిలను రేవంత్ సర్కార్ చెల్లించిందని అన్నారు. చేనేత కార్మికులకు పని కల్పించాలనే లక్ష్యంతో 270 కోట్ల రూపాయల విలువ గల బట్ట ఉత్పత్తి ఆర్డర్లను ప్రభుత్వం అందించిందని వెల్లడించారు. కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ చీరల ఉత్పత్తి బకాయిలు దాదాపు 350 కోట్ల రూపాయలను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలోని మహిళలకు 2 నాణ్యమైన చీరలు అందించాలని నిర్ణయించి, ఆ చీరల ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కు కేటాయించామని అన్నారు. వేములవాడ లో 50 కోట్ల రూపాయల ఖర్చు చేసి నూలు డిపో ఏర్పాటు చేశామని అన్నారు. నేతన్న పొదుపు, నేతన్న బీమా, నేతన్నలకు లక్ష రూపాయల రుణ మాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి



నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ కార్మికులకు చేతినిండా పని కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఆర్డర్లను ఇప్పిస్తుందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద ఉత్పత్తి చేసే ఆర్డర్లతో ఒక్కో కార్మికుడికి నెలకు 20 వేల నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తుందని వివరించారు. ఆర్డర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, నేతన్న పొదుపు (త్రిఫ్ట్) పథకం క్రింద జిల్లాకు చెందిన 4963 మంది వస్త్ర పరిశ్రమ కార్మికులకు 24 కోట్ల 80 లక్షల రూపాయలను, నేతన్న బీమా ఉండి మరణించిన 12 చేనేత కార్మికుల కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున పరిహారం చెక్కులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ కింద రుణాలు రెన్యువల్ చేస్తున్నామని అన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేష్ బి గీతే, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, చేనేత జౌళి శాఖ జేడీ ఎన్వీ రావు, ఏడీ రాఘవరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, నేత కార్మికులు, ఆసాములు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లాస్ పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 26:**మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మండలంలోని ముత్యంపల్లి రైతు వేదికలో మంగళవారం నవభారత్ సాక్షరత కార్యక్రమ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమ అధ్యక్షులు మండల విద్యాధికారి ముక్తవరపు వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ భారతదేశంలో 100% అక్షరాస్యత సాధించడానికి ఈ కార్యక్రమం రూపకల్పన చేయబడిందన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అక్షరాస్యతలో ముందు ఉంచడానికి చదువుకున్న ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. వివిధ కారణాల వలన చదువు ఆపేసిన 15 సంవత్సరాలు పైబడిన చదువుకోని వయోజనులంతా ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకునే అవకాశం ఉందన్నారు. ఉల్లాస్ ద్వారా ప్రాథమిక అక్షరాస్యత, కీలకమైన జీవన నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, వృత్తి నైపుణ్యాలు నిరంతర విద్యను పొందవచ్చన్నారు. తద్వారా టాస్ లో నమోదయి పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను సాధించవచ్చు అని తెలిపారు. సామాజిక చైతన్య కేంద్రాలను అనుకూలమైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకొని అందరి సహకారంతో నడపాలని తెలియజేశారు. శిక్షణ పొందిన వారు గ్రామపంచాయతీ స్థాయిలో వాలంటీర్లకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసిపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబమూర్తి మాట్లాడుతూ చదువు రాని వారికి చదువు నేర్పించడం చదువుకున్న ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అక్షరాస్యత అంటే కేవలం సంతకం నేర్చుకోవడమే కాదు, అవగాహనతో చదవడం రాయడం ,అంకెలు గుర్తించడం వంటి కనీస సామర్థ్యాలు వచ్చి ఉండాలి అని అందుకు సామాజిక చైతన్య కేంద్రాలు చాలా తోడ్పడతాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి. ఎం రాజ్ కుమార్, స్టేట్ రిసోర్స్ పర్సన్ బండ శాంకరి, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ కిరణ్, అన్నపూర్ణ ఉపాధ్యాయులు, సామాజిక చైతన్యం కేంద్రం నిర్వహణ, వయోజన విద్య బోధన పద్ధతులు, పాఠ్య పుస్తక మార్గదర్శకాలు, పాఠ్యపుస్తక పరిచయం, ప్రేరణ, ఎన్ఐఓఎస్, స్వచ్ఛంద బోధకులు అనేక అంశాల మీద శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 22 గ్రామపంచాయతీల వి ఓ ఏ లు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు అండ్ కరాటే పోటీలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 26:**మందమర్రి పట్టణంలో ఈనెల 31వ తేదీన తెలంగాణ రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ ప్రధాన కార్యదర్శి కుందేళ్ళ రవి తెలిపారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుంఫు కరాటే పోటీలకు ప్రాచుర్యం పెంపొందించడానికి తెలంగాణ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలను ఈ నెల 31న ఆదివారం మందమర్రి పట్టణం కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్నట్లు ఈ పోటీలకు రాష్ట్ర 33 జిల్లాల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొననున్నారని తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు భోజన వసతితో పాటు అన్ని వసతులు కల్పించబడతాయని పోటీలను సింగరేణి జిఎం దేవేందర్ ప్రారంభోత్సవం జరుపుతారని తెలిపారు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ పోటీలను తిలకించడానికి జిల్లా నలుమూలల నుండి క్రీడా అభిమానులు తరలి రావాలని కోరారు. ముఖ్య అతిథులుగా బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ జిఎం దేవేందర్ హాజరుకానున్నారని అలాగే ఆల్ స్టైల్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్ సభ్యులు కృష్ణ అనూష పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ. ప్రధాన కార్యదర్శి కుందేల రవి. కోశాధికారి రామ్మోహన్. ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్. సభ్యులు కృష్ణ. అనూష పాల్గొన్నారు

## అపదలో అండగా నిలుస్తున్న రాజనర్సింహ ఫౌండేషన్

**నిరుపేద కుటుంబానికి చెందిన సద్రంగు దుర్గయ్య అంత్యక్రియలకు ఆర్థిక సహాయం**

**ఫౌండేషన్ చైర్మన్ త్రిష రాజనర్సింహ**



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** టేక్మాల్ మండల పరిధిలోని ఎల్లంపల్లి గ్రామపంచాయతీ, "పొంగుల వెంకటాపూర్" గ్రామానికి చెందిన, యువజన నాయకుడు సద్రంగు మహేష్,తండ్రి సద్రంగు చిన్న దుర్గయ్య, అనారోగ్యానికి గురైనా విషయంలో రాజనర్సింహ ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, తనయురాలు శ్రీ త్రిష రాజనర్సింహ, వారి కుటుంబానికి వైద్య ఖర్చులు చెల్లించి, వారిని ఆదుకున్నారు, అనారోగ్యంతో దుర్గయ్య ఈరోజు ఉదయం మరణించిన వార్త తెలుసుకొని, అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా 15000/, రూపాయలు అందించారు, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటామని త్రిషమ్మ తెలిపారు, ఫోన్ ద్వారా విషయం తెలుపగానే తక్షణమే స్పందించి, ఆర్థిక సహాయం చేసిన త్రిషమ్మ కు కుటుంబ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు..

## లెదర్ ఇండస్ట్రీస్ పార్క్ వివరాలు అధికారులకు అందజేత



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఆగస్ట్ 26** మందమర్రి పట్టణంలో గల లెదర్ పార్క్ హద్దులను, పూర్తి వివరాలను మందమర్రి మండల తహసీల్దార్ పనకంటి సతీష్ కుమార్, పట్టణ ఎస్సై రాజశేఖర్ లకు అందజేసినట్లు మాదిగ హక్కుల దండోరా పట్టణ అధ్యక్షుడు, లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తిదారుల సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు కొలుగూరి విజయ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక గనులు ఉపాధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ వివేక్ ఆదేశం మేరకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ లెదర్ పార్కును సందర్శించారని తెలిపారు. మందమర్రి పట్టణ ప్రజలకు నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే అవకాశాలు వస్తాయని అన్నారు. మందమర్రి పట్టణ మనుగడకు లేదర్ ఇండస్ట్రీస్ పార్క్ కీలకం కానున్నదని ఆ దిశగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ చొరవతో జిల్లా కలెక్టర్, మందమర్రి తహసీల్దార్ సంపూర్ణ సహకారం అందిస్తున్నారన్నారు.

## రంగంలోకి ట్రాఫిక్ మార్షల్స్

హైదరాబాద్, ఆగస్టు 26, హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రోడ్డు భద్రతను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా 50 ట్రాఫిక్ పెట్రోలింగ్ బైక్‌లను, 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను అందుబాటులోకి తెచ్చారు. హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (ఊఅూఅ) ఆధ్వర్యంలో ప్రైవేట్ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు."హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ తరపున ట్రాఫిక్‌కు సంబంధించిన రెండు ముఖ్యమైన కార్యక్రమాలు ప్రారంభించాం. ట్రాఫిక్ ఫోరమ్ కృషితో 100 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను, 50 ట్రాఫిక్ బైక్‌లను ప్రారంభించాం. వీటన్నింటినీ ప్రైవేట్ సంస్థలు అందించాయి. ఈ బైక్‌లు ట్రాఫిక్ జామ్‌లను నియంత్రించడంలో చాలా ఉపయోగపడతాయి. త్వరలో మరో 500 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను, 100 బైక్‌లను తీసుకురావాలని ప్రణాళికలు రూపొందించాం" అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ వెల్లడించారు. సీపీ సి.వి. ఆనంద్ తన ఎక్స్ పోస్ట్‌లో ఈ కార్యక్రమం గురించి మరిన్ని వివరాలు పంచుకున్నారు. ఈ చొరవ పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (ఖఖఖ) మోడల్‌లో అనేక కార్పొరేట్, పౌర సంస్థల సహకారంతో చేపట్టినట్లు ఆయన తెలిపారు. తాజాగా ప్రవేశపెట్టిన పెట్రోలింగ్ బైక్‌లు (బజాజ్ అవెంజర్ 220 క్రూజ్) అధునాతన సాంకేతికతతో రూపొందించినవి. వీటిలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ (ఖం), జీపీఎస్ ట్రాకింగ్, డాష్‌బోర్డ్, బాడీ-వోర్న్ కెమెరాలు వంటివి ఉన్నాయి.

# శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది.. చైర్మన్ సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 26:**కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు యొక్క ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 - 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టి.ఎన్.జి.ఓ. హౌసింగ్ బోర్డు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిద్ధి వినాయక మండలి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నివారణ మండలి ప్రోత్సహించే పర్యావరణహితమైన బంకమట్టి వినాయకుడిని అందించి మట్టి వినాయకుని గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని,కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని,మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తూ పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.వివిధ రసాయనాలు, రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలి ప్రతినిధులు గడియారం శ్రీహరి, గుండేటి యోగేశ్వర్, భూముల రామ్మోహన్, సైండ్ల మొండయ్య, పొన్న మల్లయ్య, శ్రీపతి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా రైతు మిత్రుడు

## శివప్రసాద్ జిల్లా వ్యవసాయ అధికారి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/జిల్లా వ్యవసాయ శాఖ ఇఫ్కో ఆధ్వర్యంలో మంగళవారం చౌటుకూరు మండల కేంద్రం లోని రైతులతో నానో యూరియా వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు,జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న నానో యూరియా రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు,ఇఫ్కో సంస్థ ఆధ్వర్యంలో నానో యూరియా తయారు చేసి రైతులకు అందుబాటులో ఉంచుతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నానో యూరియా వాడకంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి, రైతులు నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నాయని అన్నారు,నానో యూరియా ప్రస్తుతం రైతుల జీవితాలను మార్చే సాంకేతిక ఆవిష్కరణగా నిలుస్తోంది అన్నారు,నానో టెక్నాలజీ ఆధారంగా తయారైన ఈ ఎరువు వాడకం వల్ల పంట దిగుబడులు పెరుగుతాయి,భూమి సారవంతం అవుతుందన్నారు,రైతుల ఖర్చులు తగ్గుతాయి అన్నారు,నానో యూరియా అనేది యూరియాను నానో టెక్నాలజీ ద్వారా ద్రవరూపంలో తయారు చేసిన ఎరువు. సాధారణ యూరియా,నానో స్థాయిలో (20%-%50 నానోమీటర్ల పరిమాణం) మార్చి, స్ప్రే రూపంలో వాడేలా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసినట్లు తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ బాడీలో అయిన

# గులాబీ గుబాళించేనా

వరంగల్, ఆగస్టు 26,స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ఈ రెండేళ్ల పాలనపై కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. అదేమంటే అధికారంలో ఉండటంతో బలం, బలగానికి సంబంధించి మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో అది ముందుకు వెళ్లే అవకాశముంది. కానీ బీఆర్ఎస్ విషయంలో అలా చూడలేం. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా పెద్దగా సక్సెస్ ఫుల్ గా పనిచేయలేదన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆయన అప్పుడప్పుడు జనంలోకి వచ్చినా అది పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే. ఇక గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిగి కొన్నినెలలు గడిచాయి. వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఇకపై జనంలోనే ఉంటానని కేసీఆర్ చెప్పారు. ఏప్రిల్ లో జరిగిన ఈ బహిరంగ సభ తర్వాత కేసీఆర్ జనంలోకి వచ్చింది లేదు. ఎక్కడా కార్యక్రమాల్లో పాల్గొనింది లేదు. ఆయన చెప్పిన మాట మీద నిలబడడు అనడానికి ఇది ఉదాహరణ అని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ సభ జరిగిన తర్వాత ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత గళం విప్పకపోవడాన్నికూడా కొందరు తప్పుపడుతున్నారు. . ఇక అదేసమయంలో బీఆర్ఎస్ లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల మధ్య ఆధిపత్య పోరు కూడా ప్రజల్లో పార్టీని పలుచన చేసింది. పార్టీ క్యాడర్ లోనూ అయోమయం నెలకొంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీలో రెండు గ్రూపులు అయితే ఉన్నాయన్నది కవిత రాస్తున్న లేఖల ద్వారా బయటపడుతుండటంతో నవ్వులపాలయింది కారు పార్టీ. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలనుకున్నా ముందు ఫ్యామిలీ సర్కస్ మాటేమిటని ప్రత్యర్థులు ప్రశ్నించే అవకాశముంది. అలాగే ఇప్పుడు రెండు గ్రూపులు కారు పార్టీలో బహిరంగంగా సవాళ్లు విసురుకుంటుండటంతో క్యాడర్ లో కూడా నిరుత్సాహం నెలకొంది. ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాల్సి ఉంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వెళ్లినా ఫలితం ఎంత మేరకు కనిపిస్తుందన్నది ఆ పార్టీ నేతలకు మింగుడపడటం లేదు.

# ఇందిరమ్మ ఇండ్ల కోసం సాండ్ బజార్...

**దళారుల జోక్యం లేకుండా నేరుగా ప్రజలకు సాండ్ బజార్ నుండి ఇసుక ను సరఫరా.**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుక ను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్ ల ఏర్పాటు .**

**సాండ్ బజార్ ప్రారంభోత్సవం ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా**

**వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 26(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:**సంగారెడ్డి/ఆందోల్ నియోజకవర్గంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట %-% జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్ను మంగళవారం ప్రారంభించారు,ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు,ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు,ఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు,సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్లు లేవు,ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసింది,ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో,నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు,ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు,సాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు,ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదేశించారు.సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రాక్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు,ఇసుక సరఫరా ఆన్లైన్లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు,ఈ కార్యక్రమం లో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా,జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్,జిల్లా మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి , పిఎసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి ,హౌసింగ్ ,రెవిన్యూ ,పోలీస్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు .

# యువ తెలంగాణ ప్రో కబడ్డీ చాంపియన్షిప్ 2025



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఆగస్టు 26 (ప్రజాబలం ప్రతినిధి)**ఈ నెల ఆగష్టు 28 నుండి సెప్టెంబరు 5వ వరకు జరిగె యువ తెలంగాణ ప్రో కబడ్డీ పోటీలలో టెక్నికల్ అఫీషియల్ గా స్థానిక రాజన్న సిరిసిల్లా సిద్దార్థ ఇ/మీ హై స్కూల్లో పిటి గా సేవలందింస్తున్న బి. మధన్ మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. దీనికి సహకరించిన కరీంనగర్ కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ముస్కు మల్లారెడ్డి, సింగారం తిరుపతి , రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సిహెచ్. సంపత్రావు అభినందించారు. సిద్దార్థ స్కూల్ యజమాన్యం కరస్పాండెంట్ నాగుల సంతోష్ ప్రధానోపాధ్యాయులు బీజు దేవసియా, మార్టిన్ లూథర్, సుధాకర్ , ఆధ్యాపక బృందం మధన్ కి అభినందనలు తెలిపారు. ఈ సంధర్బంగా కరస్పాండెంట్ నాగుల సంతోష్ మాట్లాడుతూ మధన్ ఇలాంటి ఎన్నో విజయాల్ని సొంతం చేసుకోవాలని వారిని మనస్ఫూర్తిగా అభినందించారు.

# రెవెన్యూ రికార్డుల తనిఖీ

**సర్టిఫికెట్ల కోసం దరఖాస్తులన పెండింగ్ లేకుండా నిబంధనల మేరకు జారీ చేయాలి ,జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 26:**వివిధ రకాల సర్టిఫికెట్ల కోసం చేసుకున్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా సత్వరమే జారీ చేయాలని ఆయన తెలిపారు. మంగళవారం బాచ్పల్లి మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్ తహాశీల్లార్ కార్యాలయాన్ని ఆకస్మింకగా తనిఖీ చేశారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులను, పరిపాలన పరమైన రిజిష్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాల దృష్టిలో పెట్టుకొని కులం, లోకల్ (స్థానికత) సర్టిఫికెట్లు, ఆదాయం, ఇతరాత్ర సర్టిఫికెట్ల జారీ నిమిత్తం చేసుకున్న దరఖాస్తును పెండింగ్ లేకుండా చూడాలని సూచించారు. నిర్దేశించిన సమయంలోపు సర్టిఫికెట్లను జారీ చేయాలని ఆదేశించారు. సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పరిపాలన పరమైన ఫైళ్ళను పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే సిబ్బంది , శిక్షణ పొందిన సర్వేయర్ పనితీరును అడిగి తెలుసుకున్నారు.

# అడ్డగోలుగా వసూళ్లు.. ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు

హైదరాబాద్, ఆగస్టు 26, రాష్ట్రంలో ఇంజినీరిం గ్ సహా ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలు ఉత్తుత్తి కొలమానాలను తలపిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన సవరణ నిబంధనలను పక్కనబెట్టి తూతూమంత్రం గా ఫీజులను నిర్ధారిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఫీజుల నిర్ధారణ కోసం సోమవారం నుంచి ప్రారంభమైన కాలేజీల పునర్విచారణ నామ్కేవాస్తేగా సాగుతుంది. ప్రభుత్వం సవరించిన నిబంధనల ప్రకారం కాలేజీల్లో ఏమున్నాయి? ఏం లేవో? తేల్చి ఫీజులను ఖరారు చేయకుండా కాలేజీలు ఇచ్చిన నివేదికలనే బేస్ చేసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులపై తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) పునర్విచారణ నుంచి ప్రారంభమైంది. మొత్తం 160 ఇంజినీరింగ్ కాలేజీల ను సెప్టెంబర్ 3 వరకు పునర్విచారణ చేయనున్నారు. అయితే తొలిరోజై 20 కాలేజీలను పిలువగా, అందులో 17 కాలేజీలను టీఏఎఫ్ఆర్సీ అధికారులు విచారించి నట్టు తెలిసింది. మరో మూడు కాలేజీలు గైర్హాజరయ్యాయి. విచారణకు పిలిచిన కాలేజీల ఫీజులపై ఎలాంటి విచారణ జరగలేదని పలు కాలేజీల యా జమాన్యాలు తెలిపాయి. అయితే ఆయా కా లేజీల నుంచి టీఏఎఫ్ఆర్సీ అధికారులు గతంలో సమర్పించిన ఆడిటింగ్ నివేదికలు అసలైనవేనని అఫిడవిట్లు తీసుకొని పంపించేశారు.ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు పక్కకేనన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ మార్గదర్శకాలు ఇప్పుడు వర్తించవని, వచ్చే బ్లాక్ (మూడేళ్లు) పీరియడ్కు వర్తిస్తాయని ఓ కీలక అధికారి పేర్కొన్నారు. మళ్లీ కోర్టు తీర్పు ఆధారంగా నడుచుకుంటామని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు. దీంతో కాలేజీల యాజమాన్యాల్లో గందరగోళం తలెత్తనున్నది.అయితే ఇంత కసరత్తు చేసి ఏం ప్రయోజనమన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఫీజుల పెంపుపై సర్కారు ఇటీవలే కీలక ఆదేశాలిస్తూ జీవో నంబర్ -33ను జారీచేసింది.

# తల దించుకొని చదవండి, భవిష్యత్తులో తల ఎత్తుకునేలా బతుకుతారు.

ప్రతి ఒక్క విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలి.
ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పేదరికంతో పడుతున్న ఇబ్బందులు నాకు తెలుసు.
పేద విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే సైకిళ్లను పంపిణీ చేస్తున్నాం.
మేము ఇచ్చే సైకిళ్ళు బ్రాండెడ్ కంపెనీ, బతుకమ్మ చీరలు కాదు.
వేములవాడలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ తన పుట్టినరోజు కానుకగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు, మరియు సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నుండి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను వేములవాడ పట్టణానికి చెందిన విద్యార్థిని విద్యార్థులు పుష్పగుచ్చాలు అందించి, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు పాదయాత్రగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటు సభ్యుడిగా కొనసాగినంత కాలం ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో, శిశు మందిర్లలో పదవ తరగతి చదివే విద్యార్థులు అందరికీ సైకిళ్లను పంపిణీ చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఓట్ల కోసం, పేరు కోసం సైకిల్లు ఇవ్వడంలేదని, విద్యార్థులు రెగ్యులర్గా స్కూలుకు వెళ్లి బాగా చదువుకొని భవిష్యత్తులో బాగుపడాలని ఉద్దేశంతోనే విద్యార్థులందరికీ సైకిళ్లను ఇస్తున్నానని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు పేదరికంతో పడే ఇబ్బందులు తనకు తెలుసునని అన్నారు. తాను కూడా పేద కుటుంబం నుండే వచ్చానని, ఆ బాధలు అనుభవించానని అన్నారు.

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మోడీ గిఫ్ట్ పేరుతో నిర్వహించిన సైకిల్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో పాటు, అదనపు కలెక్టర్, అదనపు ఎస్పీ, డీఈవో తో పాటు, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బండి సంజయ్ కొన్ని హాట్ కామెంట్ చేశారు.

పార్లమెంట్ ఎన్నికలలో వేములవాడ నియోజకవర్గ ప్రజలు నాకు అత్యధిక మెజార్టీ ఇచ్చారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులతో మీకు సేవ చేసే అవకాశం దక్కింది. రాజరాజేశ్వర స్వామి నైవేద్యంగా భావిస్తూ సైకిళ్లను పంపిణీ చేస్తున్న. ఎందుకంటే కరీంనగర్ ప్రజలను ఎంపీగా గెలిపించాక బిజెపి నాయకత్వం నాకు రాష్ట్ర అధ్యక్షున్ని చేసింది. ప్రజా సంగ్రామ యాత్రలో 150 రోజులపాటు, 1600 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసిన, యాత్రలో రైతులు, విద్యార్థులు, యువత, ఉద్యోగస్తుల, మహిళల కష్టాలు కళ్లారా చూసిన, బిజెపి అధికారంలోకి వచ్చి ఆ కష్టాలను తొలగించాలని భావించినం. పాదయాత్ర చేస్తున్న సమయంలో నిర్మల్ నియోజకవర్గం లోని ఊరికి వెళ్లి కూలీలను కలిసిన, ఆ పక్కనే ఒక గుడిసెను చూసినా అది కూలిపోయే గుడిసె. ఆ ఇంట్లో ముసలమ్మ, ఓ మానసిక వికలాంగుడైన బాలుడు ఉన్నాడు. స్కూలుకు వెళ్లడం లేదని అతనిని పిచ్చోడిగా ముద్ర వేశారు. కానీ ఆ బాబును చూస్తే చాలా యాక్టివ్ గా కనిపించాడు. అతనిని పిలిచి నువ్వు స్కూలుకు పోవాలంటే ఏం చేయాలి, నీ ఫ్రెండ్స్ ఎవరు, అని అడిగిన, అప్పుడు సార్ నా ఫ్రెండ్స్ అందరి దగ్గర సైకిల్ ఉన్నాయి. నేను సైకిల్ తొక్కలని వెళ్తే దగ్గరకు రానీయడం లేదు అందుకే నాకు స్కూలుకు వెళ్లాలనిపించడం లేదని అంటే సైకిల్ ఇప్పిస్తే స్కూల్ కు వెళ్తావా అని అడిగితే ఎగిరి గంతేసి వెళ్తానని చెప్పారు నేను వెంటనే సైకిల్ షాప్ కు తీసుకొని వెళ్లి సైకిల్ ఇప్పించ, అప్పటినుండి ఆపై రెగ్యులర్గా ఆ బాబు స్కూల్ కి వెళ్తున్నాడు. నా పాదయాత్రలో వేలాది మంది పిల్లలకు చెప్పులు కూడా లేకుండా ఎండలో తిరిగిన దృశ్యాలు కనిపించినాయి. కొన్ని వేల మందికి చెప్పులు కొనిచ్చిన ఇయ్యాల నేను ఎంపీగా గెలిచాను అంటే 50 శాతం పిల్లలే కారణం. వాళ్లే నాకు ఓట్లు వేయించి గెలిపించారు. పదివేల మందికి చెప్పులు కొనిచ్చిన, పేదరికం ఎంత దారుణంగా ఉందో నాకు తెలుసు, కళ్లారా చూసిన, ఆ బాధలు అనుభవించిన. నేను కూడా పేద కుటుంబం నుండి వచ్చి శిశు మందిర్ స్కూల్లో చదువుకున్న మా నాన్న టీచర్ కష్టపడి మమ్మల్ని చదివించారు ఇవాళ మిమ్మల్ని చూసుకోవడానికి నరేంద్ర మోడీ ఉన్నారు కానీ ఆనాడు మమ్మల్ని ఎవరు పట్టించుకోలేదు అన్నాడు.

నాకు తెలుసు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే ఇంటి నుండి చాలా దూరం నడిచి వెళ్తున్నారని, ఆటోలు, బస్సుల్లో వెళ్దామంటే పైసలు ఉండవు. సొంతంగా బండి కొనే స్తోమత ఉండదు ముఖ్యంగా బట్టి టెన్త్ క్లాస్ పిల్లలకు స్పెషల్ క్లాసులు ఉంటాయి. దీంతో చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సైకిళ్ళ పంపిణీ చేపట్టిన మని తెలిపారు. ఈ సైకిల్ పంపిణీ కరీంనగర్, హుజురాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గాల పూర్తయిందని, మంగళవారం రోజున వేములవాడ, మానకొండూరు నియోజకవర్గంలో పంపిణీ ప్రారంభిస్తున్నామని తెలిపారు. సైకిళ్ల పంపిన పై దేశవ్యాప్తంగా సానుకూల చర్చ జరుగుతుందని, సైకిల్లో అందుకున్న విద్యార్థులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. సమయానికి క్లాసులో హాజరవుతున్నారు డ్రాప్స్ అవుట్ తగ్గుతుంది అన్నారు.

విద్యార్థులంతా ప్రతి ఒక్కరు లక్ష్యాన్ని ఎంచుకోవాలి, దానికోసం కష్టపడాలి, నేను కష్టపడి లక్ష్యాన్ని ఎంచుకున్నాను కాబట్టే 30 ఏళ్ళ గా ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నాను. రెండుసార్లు ఎంపీగా, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేసిన, ఇప్పుడు కేంద్రమంత్రిగా సేవలందిస్తున్న, మీరంతా కష్టపడి, తల్లిదండ్రులు మీకోసం పడుతున్న కష్టాలను గుర్తుంచుకోండి, తల దించుకొని చదవండి తల ఎత్తుకునేలా ఉన్నత స్థానానికి చేరుకోండి, పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యం ఉంటేనే సక్సెస్ అవుతారనే విషయాన్ని గుర్తుంచుకోండి తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ పెద్ద ఉదాహరణ తినడానికి తిండి లేక పేదరికంలో ఉంటూ అంటరానివాడిని అని హేళన చేసిన పట్టించుకోలేదు. అన్ని తీగ మింగుకుంటూ ఉన్నత చదువులు చదివి గొప్ప రాజ్యాంగ ని అందించి ఈ దేశ తలరాతనే మార్చేశారని తెలిపారు. నరేంద్ర మోడీ కూడా అంతే పేదరికం నుండి వచ్చి చాయ్ అమ్ముకుంటూ ఎదిగిన నాయకుడు ఈరోజు దేశ ప్రధాని అయ్యాక భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాడు అని తెలిపారు.

విద్య పట్ల మోడీ ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. యూపీఏ హయాంలో (2014-15) బడ్జెట్లో విద్యారంగానికి కేంద్రం 68,728 కోట్లు మాత్రమే కేటాయిస్తే, ఈ ఒక్క సంవత్సరమే(2025-26) 1,28,650 కోట్ల రూపాయల కేటాయించింది. మోడీ 11 సంవత్సరాల పాలనలో ఒక్క విద్యారంగానికి దాదాపు 8 లక్షల కోట్ల రూపాయల ఖర్చు చేశారు అని తెలిపారు. మోడీ ప్రభుత్వం వచ్చాక విద్యారంగంలో వచ్చిన మార్పులను ఒక్కసారి గమనించండి. బేటి బచావో బేటి పడావో, సమగ్ర శిక్ష అభియాన్ సహా కేంద్రం విద్యా కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను, నవోదయ, ఏకలవ్య, సైనిక్ స్కూలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలో ఎల్కేజీ నుండి ఆరవ తరగతి వరకు మోడీ కిడ్స్ ను పంపించేస్తామని, ఒక స్కూల్ బ్యాగ్ తో పాటు వాటర్ బాటిల్, పెన్ను, పెన్సిల్, నోటు పుస్తకాలు, రబ్బర్ ను మోడీ కిడ్స్ పేరుతో అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు తప్పనిసరిగా వినియోగించుకొని బాగా చదువుకొని రాణించాలని విద్యార్థులను కోరారు.

## దళిత వాడలలో సమస్యలను పరిష్కరించాలి.
## సిపిఎం పార్టీ డిమాండ్.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్నంపేట గ్రామంలో సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో దళితవాడాలను సందర్శించి పలు సమస్యలను తెలుసుకోవడం జరిగింది.

రత్నపేట గ్రామంలో ముఖ్యంగా కొత్తగా మురికి కాలువల నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే వీధిలైట్ల వ్యవస్థ మెరుగుపరచాలని, గ్రామంలో సిమెంటు రోడ్లు మరమ్మతులు చేపట్టాలని, నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా గ్రామ ఆరంభంలో ఉన్న పశువులు నీరు త్రాగే కుండీలను మరమ్మతులు చేసి అందుబాటులో ఉంచాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు అని సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచ అశోక్, పర్లపల్లి అంజయ్య, రామంచ దుర్గయ్య, మార నరసయ్య, కవిత, రామంచ అంజలి, ఎలా గుర్తి బాబు, కనకయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన.. ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 26:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కెపిహెచ్బి డివిజన్లోని నాలుగో ఫేస్ లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫంక్షన్ హాల్ పరిస్థితి చూసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించామని ఎంతోమంది నిరుపేదలు ఆనాడు దీనిని పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు ఉపయోగించుకున్నారని. కానీ నేడు కనీస మెయింటినెన్స్ కూడా చేయకుండా వదిలేయడం వల్ల అసాంఘిక కార్యక్రమాలకు జంతువులు వ్యర్ధాలతో అద్దాలు పగిలిపోయి అస్తవ్యస్తంగా తయారవడంతో ఎందుకు ఈ పరిస్థితి తీసుకొచ్చారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు సరైన మెయింటినెన్స్ చేసి నిరుపేదలకు ఉపయోగపడే విధంగా చూడాలని సూచించారు తిరిగి మరమ్మత్తులు చేసి అత్యంత సుందరంగా తీర్చిదిద్ది నిరుపేదలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దకపోతే తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఈ ఈ రమేష్,డి ఈ శంకర్ అధికారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.
## కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.
## అగ్రహారం అంజన్న ఆలయం వద్ద పనుల పరిశీలన.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం అంజన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనులను రానున్న అక్టోబర్ నెలలోగా పూర్తిచేయాలని అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆదేశించారు. వేములవాడ మండలం అగ్రహారం లోని హనుమాన్ ఆలయం వద్ద 31 లక్షలతో ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణం ఇటీవల మొదలు పెట్టగా కలెక్టర్ మంగళవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఆర్చి, ప్రాకారం సాలహారంతో కలిసి, కమాన్ నిర్మాణ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదర్శించండి. నిర్మాణాల విషయమై అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ డీఈ విష్ణువర్ధన్, అగ్రహారం అంజన్న ఆలయ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదేశానుసారం ముఖ గుర్తింపు ద్వారా పింఛన్ల పంపిణీ
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 :** ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తపాలా శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాలలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు నూతన మొబైల్స్,143 మంత్ర ఎల్ 1 డివైస్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తపాలా శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసే చేయూత పింఛన్లను ముఖ గుర్తింపు ద్వారా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పింఛన్లు పంపిణీ చేయు తపాలా శాఖ పోస్ట్ మాస్టర్ లకు మొబైల్స్, అనుబంధ పరికరాలను అందించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి అంజయ్య, డి.పి.ఎం.అన్నాజీ,ఏ.పి.ఎం.రాజ్ కుమార్,తెలంగాణ ఆన్ లైన్ జిల్లా సమన్వయకర్తలు మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణం కోసం ఇసుకను సబ్సిడీలో అందజేయాలి

## మంత్రి దామోదర్ రాజనర్సింహ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక పంపిణీ కోసం జోగిపేట్ లో ఏర్పాటుచేసిన, స్యా%శీ%డ్ బజార్ ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక ఎమోషనల్ బాండ్ ప్రతి కల అని అన్నారు, పేదల సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను, ప్రజా ప్రభుత్వం తీసుకున్నదని, గతంలో లక్షల మందికి ఇందిరమ్మ ఇ%శీ%డ్ల ను అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు, ఇప్పుడు మరోసారి ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ప్రారంభించుకొని, తొలివిడతలో ప్రతి నియోజకవర్గానికి 3.500 చొప్పున 4, లక్షలకు పైగా ఇడ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్ల నిర్మాణం కోసం ఇసుకను సబ్సిడీలో అందజేయాలని నిర్ణయించారు, మెట్రిక్ టన్ను ధర బయట2,600, వరకు ఉండగా1,200,లకే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను అందజేస్తున్నామన్నారు, దానికోసమే ఈరోజు జోగిపేటలో, స్యాండ్ బజార్ ను ప్రారంభించుకున్నా మన్నారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రూ, 50, వేల వరకు





ఆదా అవతాయని అన్నారు అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జోగిపేట మాజీ సర్పంచ్, దివంగత కాంగ్రెస్ నేత దాకూరి గాలయ్య, 35 వర్ధంతి సందర్భంగా, జోగిపేట పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ శేరి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ప్రవీణ్,దుర్గేష్, చిట్టిబాబు,శంకర్,నాగరాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకుల పంపిణీ



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 26:** నాచారంలోని శ్రీ మహాకాళి సహిత మహా కాలేశ్వర స్వామి దేవస్థానం వద్ద ఎస్ఎస్ఎస్ యువసేన, యూత్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మట్టి గణపతులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు.



నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మట్టి గణపతి పంపిణీ చేస్తున్నట్లు పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణ కు పాటుపడాలని, వినాయక చవితి వేడుకల సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు జాగ్రత్తగా వేడుకలు జరుపుకోవాలని ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి సూచించారు. యువసేన సభ్యులు రామకాంత్ లోకే, కిషోర్ రెడ్డి, విజయ్ కుమార్ సింగ్, మొహమ్మద్ జావీద్,సాయి ప్రసాద్, మహేష్ రెడ్డిఅలేటి శ్రీకాంత్, అక్షంత్,జ్యోషిత్ యాదవ్, సందీప్‌జోని, సందీప్ కుమార్,రాహుల్, నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ దిష్టిబొమ్మను వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ దొంగ ఓట్లతో కేంద్రంలో గద్దెనెక్కిందని పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారని దానికి వేములవాడలో బీజేపీ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం సరియైనది కాదన్నారు. దొంగ ఓట్లతో గెలిచిన దొంగ నరేంద్ర మోడీ అని వారు అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ మతాన్ని అడ్డం పెట్టుకొని రెచ్చగొట్టి గెలిచిన మీరు ఈ ప్రాంతానికి ఎన్ని నిధులు తెచ్చారు, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం ఏమి అభివృద్ధి చేశారు చెప్పాలని దీనిపై బహిరంగ చేర్చకు మేము సిద్ధమని వకులాభరణం శ్రీనివాస్ బండి సంజయ్ కి సవాల్ విసిరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని గానీ, రాహుల్ గాంధీని గాని విమర్శిస్తే తగిన రీతిలో బుద్ధి చెప్పడం జరుగుతుంది అన్నారు. రానున్న రోజుల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రధానిగా రాహుల్ గాంధీ అవ్వడం ఖాయమని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను తీవ్రంగా ఇబ్బంది చేస్తుందని, ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని పేద ప్రజలకు అండగా ఉంటుందని, పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ జోలికి వస్తే ఖబర్దార్ అని ఆయన ఈ సందర్భంగా బండి సంజయ్ ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 26 :** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆసుపత్రిలోని వార్డులు,ల్యాబ్,రిజిస్టర్లు,మందుల నిల్వలు,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రజల సంక్షేమం పై ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని,రోగులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి పట్టణంలో అమృత్ 2.0లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా ఇంటింటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని,అమృత్ 2.0 ద్వారా అన్ని నివాసాలకు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్ తో కలిసి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత,తరగతి గదులు, వంటశాల,పరిసరాలను పరిశీలించారు. విద్య రంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని,విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వంట సమయంలో తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని,వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పాడైన ఆర్.ఓ.ప్లాంట్ స్థానంలో క్రొత్తది ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఇంటర్మీడియట్ ఎం.పి.సి. విద్యార్థులకు,10వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠ్యాంశాలు బోధించారు. విద్యార్థులను వార్షిక పరీక్షలకు సిద్ధం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు

## రైతులకు సరిపడా యూరియా వెంటనే అందించాలి.

## మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి

## మాజీ జెడ్పిటిసి మధుకర్ డిమాండ్ చేశారు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి 26( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి/ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ నుండి న్యూ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ పరశురాం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ గారిని కలిసి సమస్యను అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత ఏర్పడిందని యూరియా సరఫరా లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యం చెందిందని అన్నారుయూరియా కోసం రైతులు ఇబ్బంది పడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి గారికి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారికి కనబడడం లేదా అని విమర్శించారుస్పీకర్ ప్రసాద్ కుమార్ గారి సొంత మండలం మర్పల్లి లో యూరియా కోసం రైతులు రోడ్డు పై ధర్నా చేసే పరిస్థితి వచ్చిందని అన్నారు ఇప్పటికైనా స్పందించి వెంటనే రైతులకు యూరియా రప్పించాలని తెలిపారు

కెసిఆర్ గారి ప్రభుత్వంలో రైతులకు ఇబ్బంది లేకుండా యూరియాను అందించడం జరిగిందని అన్నారు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్



ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన చేసుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారుఆనాటి రోజులు తెస్తా అని చెప్పి యూరియా కోసం లైన్లో చెప్పులు పెట్టే దుర్మార్గపు పాలన తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలు పట్టించుకోవడంలేదని పంటలకు అవసరమైన యూరియాను అందించడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు

ఓవైపు భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోతుంటే మరోవైపు పంటలకు ఎరువులు లేక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు

నాడు రైతుబంధు కేసీఆర్ పాలనలో పంట కాలానికి ముందే యూరియా రైతన్నలకు అందుబాటులో ఉండేది.

కానీ ఈ చేతగాని రేవంత్ వచ్చాక తన బ్లాక్ మార్కెట్ దందా కోసం కృత్రిమ కొరత సృష్టించి, ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్నరు

సన్నాసులు ఎవరో సమర్థులు ఎవరో తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నరు సమయం చూసి కర్రు కాల్చి వాత పెడతరు

ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రని వీడి రైతులకు సకాలంలో యూరియా అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్ మాజీ ఎంపీపీ బట్టు లలిత రమేష్ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మధుకర్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు పాండు గోపాల్ రెడ్డి అనిల్ పీరియా నాయక్ వెంకటేష్ ముదిరాజ్ రవీందర్ టౌన్ పార్టీ అధ్యక్షులు గఫార్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌసోదిన్,నాయకులు కాజా భాయ్ వికాస్ జయరాజ్ ఆకాష్ బాలేష్ దీపక్ సుభాష్ హాలీం రాము మచ్చేందర్ డానియల్ రింకు దయాకర్ నవీన్ ప్రవీణ్ విజయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరంగం ఫౌండేషన్ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుంది.. చైర్మన్ సత్యం శ్రీరంగం



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 26:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని కెపిహెచ్బి రోడ్ నెంబర్ 2 బాలాజీనగర్ డివిజన్ వివేకనగర్ లోని ప్రాథమిక పాఠశాలలు యొక్క ప్రధాన ఉపాధ్యాయులు మీనా కుమారి సృజనల అభ్యర్థన మేరకు ఉపాధ్యాయులకు వేతనాన్ని ఇవ్వమని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగంని కోరగా వారు వెంటనే స్పందించి శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2025 – 2026 విద్యా సంవత్సరం మొత్తం ప్రతి నెల వేతనాన్ని ఇస్తామని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం జులై నెల వేతనాన్ని చెక్కుల రూపంలో ఉపాధ్యాయులకు వారి కార్యాలయంలో శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యం శ్రీరంగం చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు,

# ప్రశాంత్ నగర్ సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్: విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**కూకట్పల్లి (ప్రజాబలం) ఆగస్టు 26:**ప్రశాంత్ నగర్ ఐడిఏ, రాజీవ్ గాంధీ నగర్, శ్రీ శ్రీ నగర్ వంటి కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న కరెంటు సమస్యలకు ఎట్టకేలకు ఉపశమనం లభించింది. ఈ సమస్యకు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషరఫ్ ఫారూఖీ చొరవతో సుమారు ?2 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను ఉన్నతాధికారులు పర్యవేక్షించారు. ఇందులో భాగంగా ఈ ప్రాంతంలోని 33/11 కేవీ సబ్-స్టేషన్‌లో కొత్తగా 16 ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. డీఈ బోయిన్పల్లి గోపాలరావు ఇచ్చిన సమాచారం మేరకు, ఈ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వల్ల వేలాది మంది ప్రజలకు, వ్యాపార సంస్థలకు నిరంతరాయంగా, స్థిరమైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. సబ్-స్టేషన్ అప్‌గ్రేడ్ కార్యక్రమానికి ఎస్‌ఈ సికింద్రాబాద్-గోపయ్య, ఎస్‌ఈ స్కాడా సర్కిల్- దిలీప్‌కుమార్, డీఈ బోయిన్పల్లి గోపాలరావు, ఏడిఈ రంగారెడ్డి సతీష్ బాబు, డీఈ లైన్లు, డీఈ ఎంఆర్టీ, ఏడీలు, ఐడీపీఎల్ ఏఈలు, ఇంజనీర్లు, సిబ్బంది హాజరయ్యారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించడంలో ఈ అప్‌గ్రేడ్ ఒక కీలక అడుగు అని ఏఈ అక్బర్ పేర్కొన్నారు.

# కలెక్టరేట్ లో మట్టి గణపతుల పంపిణీ



**వికారాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వినాయక చవితి వేడుకను పురస్కరించుకునిమంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సుధీర్ మరియు అసిస్టెంట్ కలెక్టర్ హార్స్ చౌదరి లతో కలిసి అధికారులకు,

ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా లో 12000 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి "గణపతి విగ్రహాలను చెరువుల మట్టి తో తయారు చేసి చెరువు లోనే నిమజ్జనం చేద్దాం" పోస్టర్ ను విడుదల చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను కాలుష్య నియంత్రణ మండలి ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలిపారు. పర్యావరణ సమతుల్యత కోసం మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలన్నారు. . ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ సిధార్థ, జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, డి పి ఆర్ ఓ చెన్నమ్మ,
వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ మను చౌదరి





**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 26:** సీజనల్ వ్యాధులను నివారించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ యం. మన చౌదరి వైద్యాధికాలకు సూచించారు.మంగళవారం అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి, ల్యాబరేటరీ, లేబర్ గదిని, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఇమ్యూనిజేషన్ ప్రక్రియను వైద్యాదికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుంన్నందున ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సదుపాయాల అందించేందుకు ప్ర త్యేక శ్రద్ద పెట్టాలని సూచించారు. అలాగే రోగులు అందిస్తున్న మందులను వాడేవిదంగా ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షింస్తూ, వాటిపై అవగహన కల్పించాలని తెలిపారు. ఫీవర్ సర్వే నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకుంటూ, ఫీవర్ సర్వేను వేగవంతంగా నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని అన్నారు.

ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడుతూ రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది సమయపాలన తప్పక పాటించాలని, ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే వైద్యాధికారుల పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని కలెక్టర్ ఆదేశించారు. వివిధ విభాగాలకు చెందిని మందులను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకుంటూ కాలం చెల్లిన మందులను వినియోగించకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రులతోపాటు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఉమా గౌరి, డా. శైలజ, డిప్యూటి తహాశీల్దార్ వృధ్వీ, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది, తదితరలు పాల్గొన్నారు.

# యూరియా లభ్యతపై రైతులు ఎలాంటి ఆందోళన చెందకూడదనే భరోసా ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.



**వికారాబాద్, ఆగస్టు 26 ప్రజాబలం ప్రతినిధి: :** మంగళవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలో యూరియా లభ్యత, సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ల ఏర్పాటు తదితర అంశాలపై వ్యవసాయ అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో రైతులకు యూరియా లభ్యతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉంచే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. గత సంవత్సరం జిల్లాలో 19764 మెట్రిక్ టన్నుల యూరియాను అందించడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఇప్పటివరకు 19534 మెట్రిక్ టన్నుల యురియా సరఫరా చేయడం జరిగిందన్నారు. వారం రోజుల్లోగా జిల్లాకు అదనంగా 1080 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని ఆయన తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు యూరియా విక్రయ కేంద్రాల వద్ద ఉంటూ క్షుణ్ణంగా పరిశీలిస్తూ రైతులకు యూరియా అందే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా నుండి యూరియా అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించకుండా ఉండేందుకు సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టులను నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి యూరియా ఇతర ప్రాంతాలకు తరల కుండ అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు.

నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని ఆయన అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో 1000 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రాజారత్నం, ఏడిఏ సందీప్ కుమార్, ఎడిలు ప్రసన్న లక్ష్మి, శంకర్ నాయక్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించి, పర్యావరణ పరిరక్షణకు తొడ్పాడు అందించాలి



జిల్లా ప్రజలకు వినాయక చవితి పండుగ శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

విఘ్నాలు, సమస్యలు తొలగించి సకల శ్రేయస్సులు చేకూర్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి జిల్లా ప్రజలకు వినాయక చవితి శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వల్ల జల వనరులు కాలుష్యం అవుతాయని. కాబట్టి ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని ప్రజలకు కలెక్టర్ పిలుపునిచ్చారు.




మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో మట్టి వినాయకుల విగ్రహాలను పంపిణీ చేశారు. అనంతరం

మట్టి గణపతి విగ్రహాలను, అవగాహన గోడ పత్రికలను తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ప్రాంతీయ కార్యాలయం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వారి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగినది.

మట్టి గణపతి ప్రతిమలను కలెక్టరేట్ సిబ్బందికి , ప్రజలకి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కూకట్పల్లి, బాలానగర్ జీడిమెట్ల ఏరియాలలో ప్రజలకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంచడం జరిగినది.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి జేఎల్బి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి (ఏవో) రామ్మోహన్ , సహాయక పర్యావరణ శాస్త్రవేత్త జి. లింగయ్య, %ణ%.రాకేష్ ప్రాజెక్ట్ అనలిస్ట్ పాల్గొన్నారు.

# పర్యావరణాహితంగా మట్టి వినాయకుల పంపీణీ



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారం నాడు జిల్లా కేంద్రం లోని TTDC లో గణపతి ఉత్సవాల నేపథ్యంలో పర్యావరణ హితం కోసం బంకమట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో, కేంద్రం, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయంతో నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , 2000 SHG గ్రూపులకు , 1000 MEPA R.Pలకూ బంకమట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.

పర్యావరణాన్ని రక్షించేందుకు, నదులలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల నిమజ్జనం వల్ల కలిగే హానిని నివారించేందుకు దోహదపడుతుందని ఆన్నారు.

పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములవుతున్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులుకు కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమంలో PD, DRDA, రవీందర్ , PD, MEPA, DPOS, APOS, APMs, BC వెల్ఫేర్ అధికారి రాజలింగు, సంక్షేమ సిబ్బంది, కాలుష్య నియంత్రణ బోర్డు సమన్వయకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.



# హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ లో అరుదైన చికిత్స....

ఖమ్మం ఎలుకల మందు తీసుకున్న యువకుడికి హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు అరుదైన చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోయశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ సీనియర్ కన్సల్టెంట్ ఫిజీషియన్ ఱ డయాబెటాలజిస్ట్ డాక్టర్ దిలీప్ కుమార్ సింగరాజు వివరాలు వెల్లడించారు. ఖమ్మం రూరల్ వెంకటాయపాలెం చెందిన 16 ఏళ్ల బాలుడు యలబత్తిని శ్రీ లక్షిత్ ఎలుకల మందు ( పసుపు భాస్వరం) విషాన్ని తీసుకున్నాడు . మొదట స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందాడు . అయితే కడుపు నొప్పి , వాంతులు , బలహీనమైన కాలేయ పనితీరు , కోగులోపతి , సెరిబ్రల్ ఎడెమాతో అతని పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. అలాంటి పరిస్థితుల్లో తల్లిదండ్రులు హైటెక్ సిటీ లో ఉన్న యశోద హాస్పిటల్ ను ఆశ్రయించారు . అధునాతన చికిత్స అవసరం అని తెలుసుకొని యశోద హాస్పిటల్స్‌లో ఉన్న ఇంటర్నల్ మెడిసిన్ , గ్యాస్ట్రో ఎంటరాలజీ , సైకియాట్రీ మరియు వాస్కులర్ సర్జరీలో నిపుణులతో సహా నిపుణుల బృందం పేషంట్ శ్రీ లక్షిత్‌ను ఐసియులో చేర్చారు . అతనికి క్రిటికల్ సపోర్టివ్ థెరపీ , యాంటీబయాటిక్స్ , హెపాటోప్రొటెక్టర్లు మరియు ఇంటెన్సివ్ మానిటరింగ్‌తో పాటు మూడు సెషన్ల హై-వాల్యూమ్ ప్లాస్మా ఎక్స్ఛేంజ్ (ప్లెక్స్) చేశారని పేర్కొన్నారు . ముఖ్యంగా పసుపు భాస్వరంతో ఎలుకల మందు చాలా ప్రమాదకరమైనది మరియు వెంటనే చికిత్స అందించకపోతే శరీరంలో బహుళ అవయవ వైఫల్యానికి దారితీస్తుందని అన్నారు . ప్లాస్మా మార్పిడి మరియు బహుళ విభాగ విధానం వంటి అధునాతన చికిత్సలు వెంటనే అందించడం యువ రోగి ప్రాణాలను కాపాడడంలో కీలకమైనవి . అతను బాగా కోలుకోవడం చూసి మేము సంతోషిస్తున్నాము అని అన్నారు . పూర్తి చికిత్స తర్వాత , అతని కాలేయ పనితీరు మరియు గడ్డకట్టే విధానం గణనీయంగా మెరుగుపడిందన్నారు 2025 జూలై 29న అతను డిశ్చార్జ్ చేసామని అతనికి మానసిక చికిత్సతో పాటు కొన్ని కన్సల్టేషన్ తీసుకోవాలని డాక్టర్లు సూచించారు .

# జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.



**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతి, సమన్వయ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని జిల్లా యంత్రాంగం అన్ని పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు.

విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా భక్తులకు సూచించారు.

ప్రజలందరూ యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండుగను, నవరాత్రులను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలు ప్రతిష్ఠ లో విద్యుత్ ప్రమాదాలు వాటిల్లకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు. వర్షం వల్ల విద్యుత్తు ప్రమాదాలు వాటిల్లే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** జిల్లాలో మంగళవారం సహా రాబోయే కొన్ని రోజులపాటు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

వర్షాలు కొనసాగుతున్న సమయంలో ఎలాంటి నిర్లక్ష్యం చూపకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. తక్కువ ప్రదేశాలు, వంతెనలు, వాగులు, చెరువులు వంటి నీటిమునిగే ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా జాగ్రత్త వహించాలన్నారు. విద్యుత్ తీగలు, కరెంట్ స్తంభాల దగ్గరికి వెళ్లరాదని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని కలెక్టర్ వివరించారు. మండల, గ్రామ స్థాయి అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజల నుండి వచ్చే సమాచారం పై వెంటనే స్పందించాలని ఆయన ఆదేశించారు. సహాయక చర్యల కోసం తహసీల్దార్లు, ఎమర్జెన్సీ టీములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వాతావరణ శాఖ ముందస్తు ఇస్తున్న సమాచారం ప్రకారం ప్రజలు, యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

# వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల కల్పన పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రజాబలం ప్రతినిధి:** విద్యార్థులు ఆరోగ్యవంతంగా, ఉత్సాహభరితంగా, విద్యలో సృజనాత్మకంగా ముందుకు సాగేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.

వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల కల్పన పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

సోమవారం నుండి ప్రత్యేక అధికారులు, పోలీస్, క్లస్టర్ అధికారులు వసతి గృహాలను తనిఖీ చేస్తూ వసతి గృహాల్లో మెనూ అమలు, సౌకర్యాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక, పోలీస్ అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేస్తూ విద్యార్థుల సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు.



ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు మీరు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. మీ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, వారి విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఉపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులతో స్నేహితుల వలే ఉండాలని, వారిపై కాఠిన్యం చూపిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పోలీస్ కేసులు నమోదుతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేద విద్యార్థుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి, బాధ్యత తో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పిల్లలను మన పిల్లల వలే చూడాలని వారు ఏదేని సమస్య ఎదుర్కొంటున్నా సఖ్యతతో పరిష్కరించాలని అపుడే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా చక్కగా చదువుకోవడానికి ప్రశాంత వాతావరణం కల్పించినట్లు అవుతుందని తెలిపారు.





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** మంగళవారంనాడు 26ఆగష్టు 2025న జై గణేష్ భక్తి సమితి గోషామహల్ నియోజకవర్గం, మరియు గోషామహల్ నియోజకవర్గం డెవలప్మెంట్ ఫోరమ్ తరఫున గంఘాంమ్రిడి డివిజన్ ఈసమియా బజార్ కమ్యూనిటీ హాల్ వద్ద బస్తీ వారికీ మట్టి గణపతుల పంపిని చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో బద్దం సతీష్ గౌడ్ జై గణేష్ భక్తి సమితి అధ్యక్షులు, తెలుపుతూ డాక్టర్ శ్రీనివాస్ వంజరి, రమేష్ గౌడ్, మోహన్, స్రవంతి, విజయ్ కుమార్, అశోక్, చేతన్,తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు

# ఉద్యోగుల న్యాయపరమైన హక్కుల కోసం టీజీ జెఏసి పోరాటం

### ఉద్యోగ జేఏసీ నగర శాఖ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ నగర్ శాఖ అధ్యక్షులు శ్రీ కట్కూరి శ్రీకాంత్ పిలుపు.




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఉద్యోగుల న్యాయమైన హక్కుల కోసం ఉద్యోగ వర్గం అంతా సమిష్టిగా పోరాడాలని ఎంప్లాయిస్ జేఏసీ హైదరాబాద్ నగర శాఖ చైర్మన్ మరియు టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు శ్రీ కే శ్రీకాంత్ గారు అన్నారు. తిలక్ రోడ్డులోని బీమా భవన్ లో టిజిఈజేఏసీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కొరకై రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్చలు జరిపినప్పటికీ సమస్యల పరిష్కారానికి పోరాడాలని తెలిపారు. 206 సంఘాల భాగస్వామ్య సంఘాలతో ఏర్పడిన ఉద్యోగ జేఏసీ సుదీర్ఘ చర్చల అనంతరం... జేఏసీ చైర్మన్ శ్రీ మారం జగదీష్ గారు సెక్రటరీ జనరల్ శ్రీ ఏలూరు శ్రీనివాస్ గారు ఉద్యమ కార్యాచరణను తెలుపుతూ... సెప్టెంబర్ ఒకటవ తేదీని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని పిలుపునిచ్చారు.. దానికి అనుగుణంగా హైదరాబాద్ నగర శాఖ ఉద్యోగ జేఏసీ సమావేశమై హెచ్ ఓ డి ఉద్యోగుల న్యాయమైన హక్కులు...సెక్రటేరియట్లో 12.5 కోటాకి సంబంధించిన ఉత్తర్వులు త్వరలో విడుదల చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్ బిల్స్ ని వెంటనే విడుదల చేయాలని, అన్ని హెచ్ ఓ డి లలో కొత్త స్టాఫింగ్ పాటర్న్ ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న అన్ని కరువు భత్యాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తీర్మానించుకున్నారు. అలాగే సెప్టెంబర్ ఒకటవ తేదీ నాడు తెలుగు లలిత కళాతోరణంలో సిపిఎస్ అంతం కోసం జరిగే పెన్షన్ విద్రోహ దినాన్ని అన్ని హెచ్వోడి ఉద్యోగులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కో చైర్మన్ మరియు టీజీవో నగర శాఖ అధ్యక్షులు శ్రీ గండూరి వెంకట్ గారు, టీజీవో నగర శాఖ కార్యదర్శి నిరంజన్ రెడ్డి, ఫైనాన్స్ సెక్రటరీ పి.హరికృష్ణ, ఏ శ్రీనివాస్, డి శివకుమార్, బి లక్ష్మయ్య, జీవీ కృష్ణ, మహమ్మద్ అతిక్ పాషా, రాజేందర్, ఎస్ ప్రవీణ్ కుమార్, అర్మని రాజు, పి ఎల్ స్వామి, ప్రభాకర్ రెడ్డి, అపరంజిని సురేందర్ రెడ్డి, జి సత్యనారాయణ మొదలగువారు సమావేశంలో పాల్గొన్నారు మరియు సమావేశానంతరం సిపియస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



# తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ మండలి చైర్మన్ ప్రొఫెసర్ కోదండ రామ్ ను కలిసిన కళాకారులు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తేదీ:26-08-2025 మంగళవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుండి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి, కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎలా పోశెట్టితో పాటు ఉద్యమకారులు, అందరూ కలిసి తార్నాకలోని ప్రొఫెసర్ కోదండరాం నివాస గృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేసి స్వామివారి కండువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతి లోని భాషా సాంస్కృతిక శాఖ కార్యాలయం నందు డాక్టర్ మామిడి హరికృష్ణ, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులను మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజరాజేశ్వర స్వామి లడ్డు ప్రసాదాన్ని అందజేయడం జరిగింది. అనంతరం మామిడి హరికృష్ణ ఎల్ల పోశెట్టిని ఆత్మీయంగా అభినందించి సత్కరించారు. అలాగే కళా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు సేవ రత్న అవార్డు గ్రహీత ఎల్లా పోశెట్టి జన్మదిన అభినందన సంచికను అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి ( టి యు ఎఫ్ ) టీవీ ఛానల్ రాష్ట్ర చైర్మన్ వెంగళ భాస్కర్, ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, వరికుప్పల భూపాల్ ( జిహెచ్ఎంసి ) తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉపాధ్యక్షుడు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ఉపాధ్యక్షులు కనపర్తి హనుమాన్లు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్లో పద్మభూషణ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్దికర్ 50 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్దికర్ గారి 50 వ వర్ధంతి సందర్భంగా , గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో డాక్టర్ నారాయణ సుబ్బారావు చిత్రపటానికి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటం సమయంలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ, ఎన్ఎస్ హార్దికర్తో కలిసి హిందుస్తానీ సేవాదళ్ అనే ఒక సంస్థని ఏర్పాటు చేయడం జరిగిందని, తర్వాత ఆ సంస్థని 1923లో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ గా మార్పు చేస్తూ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు , కార్యదర్శులు , సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు

# 1న రంగస్థల నటుడు చక్రాల లక్ష్మికాంత శర్మకు జీవన సాఫల్య పురస్కారం



**హైదరాబాద్ ఆగస్టు 26ప్రజాబలం ప్రతినిధి:** ప్రముఖ సాహితీ, సాంస్కృతిక సంస్థ శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్ 44వ వార్షికోత్సవ సందర్భంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదికలో ప్రముఖ రంగస్థల పౌరాణిక నటుడు, రచయిత చక్రాల లక్ష్మికాంత శర్మకు జీవన సాఫల్య పురస్కార ప్రధానోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి, ప్రముఖ కవి డాక్టర్ రఘుశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆనాటి సభా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్వి శాస్త్రి (గాయకులు నృత్య శాఖ కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్)సభాధ్యక్షులు కుందుర్తి వెంకటకృష్ణ, విశిష్ట అతిదులుగా చిట్టా వెంకట శివప్రసాద్, మదికొండ విశ్వేశ్వర శాస్త్రి, జొన్నలగడ్డ జగన్మోహన్రావు, ఆత్మీయ అతిథులు మల్లాది భాస్కర్, సుబ్బారాయశర్మలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు సభకు ముందు శ్రీ రామ సుగ్రీవ మైత్రి పౌరాణిక పద్యనాటక ప్రదర్శన జరుగుతుందని రఘుశ్రీ వెల్లడించారు

# చెట్లమొక్కలు నాటండి, వాతావరణాన్ని కాపాడండి
## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ
## కార్యక్రమంలో పాల్గొన్న- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సంగారెడ్డి ఆగష్టు 26 ప్రజాబలం ప్రతినిధి:**సదాశివపేట పట్టణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకు సదాశివపేట మున్సిపల్ కార్యాలయ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ పాల్గొని చెట్ల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. చెట్లు లేనిది మనిషి యొక్క మనుగడ లేదని కొనియాడుతూ సదాశిపేట మున్సిపల్ కార్యాలయం వారు ఇచ్చే మొక్కలను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఇంటింటా మరియు మన చుట్టుముట్టు పరిసరాల్లో మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించే విధంగా పచ్చదనాన్ని పెంపొందించడం మనందరి బాధ్యతని తెలియజేశారు. ఇట్టి తరుణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉత్తర్వుల మేరకు బాధ్యతాయుతంగా మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం, ప్రజల అవసరాల నిమిత్తం కోసం మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ పి ఎ సి ఎస్ చైర్మన్ గడీలఆశిరెడ్డి , లక్ష్మణ్ , మున్సిపల్ కార్యాలయ వార్డ్ ఆఫీసర్ దశరథ్ , గోపాల్ రెడ్డి మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# మర్పల్లి పిఎస్ లో వినాయక చవితి సందర్భంగా శాంతి సమావేశం




**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 26( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలంవినాయక చవితి సందర్భంగా శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. అని ఎస్సై రావుఫ్ తెలిపారు

అట్టి సమావేశానికి మర్పల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల నుండి మండపాల నిర్వాహకులు మరియు మత పెద్దలు మరియు ప్రజా ప్రతినిధులు హాజరు అయినారు.

అట్టి కార్యక్రమం లో మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ డిప్యూటీ తహశీల్దార్ హాజర్కవడం జరిగింది అని తెలిపారు.సూచనలు

1:- మండప నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ పోర్టల్ https://policeportal.tspolice.gov.in/index.htలో భద్రత మరియు బందోబస్త్ కొరకు వివరాలు నమోదు చేసుకోవాలి. 2:- మండపాల ఏర్పాటు చేసే సమయంలో పలు జాగ్రతలు తీసుకోవాలి. 3:- మండపంలో రాత్రి సమయంలో కనీసం ఇద్దరు నిర్వాహకులు అందుబాటులో ఉండి భద్రత చూసుకోవాలి. 4:- మండపం సమీపంలో ఎలాంటి %వశ్రీవష్తీఅష ఖఅతీవ% లు లేకుండా చూసుకోవాలి. 5:- డీజే మరియు భారీ సౌండ్ సిస్టంలకు లకు అనుమతి లేదు. అని తెలిపారు

# బాసర సరస్వతి సన్నిధిలో అలరించిన అష్టావధానం



**బాసర ఆగష్టు 26 ప్రజాబలం ప్రతినిధి:** జ్ఞాన సరస్వతి మాత వెలసిన బాసర పట్టణంలో శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమంలో కోటి పార్థివ లింగ స్తూప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిరము లో వ్యవస్థాపక అధ్యక్షులు నిర్మల అంబికానాథ శర్మ ఆధ్వర్యంలో , ఆసిఫాబాద్ కు చెందిన మాడుగుల నారాయణమూర్తి నిర్వహించిన అష్టావధానం సాహిత్య ప్రియులందరినీ ఆలరించింది. బాసరలోని ద్వాదశ జ్యోతిర్లింగ మందిరంలో ఈ అష్టావధానం జరిగింది. ఇందూరు కవులు డాక్టర్ గణపతి అశోక శర్మ అధ్యక్షతన జరిగిన, ఈ అవధానానికి సమన్వయకర్తగా డాక్టర్ కాసర్ల నరేశ్ రావు వ్యవహరించారు. పృచ్ఛకులుగా కవి పండితులు,నిషిద్ధాక్షరిని తొగరి రాజేశ్వర్ ,సమస్యను ప్రవీణ్ కుమార్ శర్మ, దత్తపదిని చింతల శ్రీనివాస్ గుప్త ,వర్ణనను డాక్టర్ శారద, న్యస్తాక్షరిని గుడి రాజేశ్వర శర్మ సిద్ధాంతి, అప్రస్తుత ప్రసంగాన్ని కంకణాల రాజేశ్వర్, ఆశువును ఇందారపు మధుకర్ శర్మ నిర్వహించారు. రసవత్తరంగా జరిగిన ఈ అవధానంలో పృచ్ఛకులు అడిగిన ప్రశ్నలకు అవధాని సమయస్ఫూర్తితో, పాండిత్య పటిమతో చక్కటి సమాధానాలు చెప్పారు. రెండు గంటలకు పైగా సాగిన ఈ అవధానం అందరికీ పద్యగాన వినోదాన్ని పంచి సరస్వతీ మాతకు అక్షర నీరాజనాన్ని అందించిందని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు అంబికానాథ శర్మ దంపతులు, ఆసిఫాబాద్ నుంచి వచ్చిన కవులు, మూడ నాగభూషణం గుప్త విద్యాలయానికి చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమ అనంతరం అష్టావధానిని పృచ్ఛకులను ఆలయ నిర్వహకులు ఆలయ సంప్రదాయం ప్రకారం గా సత్కరించారు.

# ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి
## ఏబివిపి ఆధ్వర్యం లో అమీర్ పేట్ మెట్రో వద్ద రోడ్డు దిగ్బంధం..విద్యార్థులు అరెస్ట్



**హైదరాబాద్ ఆగష్టు 26ప్రజాబలం ప్రతినిధి:** ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబివిపి)-సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో అమీర్ పేట్ మెట్రో వద్ద రోడ్డు దిగ్బంధం చేసారు. నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ స్టేట్ సెక్రెటరి మాచర్ల.రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. పేద విద్యార్థులకు ఎంతో వరంగా ఉండే ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. రేవంత్ రెడ్డి చేపినట్టు 3లక్షల కోట్ల బడ్జెట్లో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన %ాజ, ాా, దీజ% విద్యార్థులకు 8,500కోట్ల ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిలను ఎందుకు చెల్లించడం లేదో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో విద్యార్థుల నుంచి వసూలు చేస్తూ కళాశాల కేంద్రాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నది అన్ని అన్నారు. డిగ్రీ పూర్తి తర్వాత పై చదువులకు వెళ్లాలంటే వారి యొక్క సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి కళాశాలలు సర్టిఫికెట్స్ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందుల గురి చేస్తునాయి అన్ని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఎన్నికల సమయంలో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకోస్తామని చేప్పి అధికారంలోకి వచ్చాక విద్యారంగం గురించి పట్టించుకోవడం లేదు అని ఎన్నికల సమయంలో మాత్రమే విద్యార్థులుగుర్తుకు వస్తారని రాష్ట్రంలో గురుకులాలలో ఫుడ్ పాయిజన్లు అవుతున్న పట్టించుకోకుండా ఈ ముఖ్యమంత్రి రోజులు గడుపుతున్నాడు , హాస్టళ్లకు పక్కా భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్ని అన్నారు. రాష్ట్రంలో పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యారంగంలో అన్ని సమస్యలే వున్నాయి అని రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా విద్యాశాఖ మంత్రి గా వుండి విద్యారంగంలో వున్న సమస్యలన్నింటినీ గాలికోదిలేసాడు అని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైన నిద్ర నుంచి మేల్కొని విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాలు చేస్తాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చెర్క.బాలకృష్ణ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు ఇతర కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది...

# రైతుల యూరియా కష్టాలపై, కేంద్రమంత్రికి మహేందర్ యాదవ్ వినతి పత్రం అందజేత.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్రంలో రైతులు యూరియా కోసం పంపిణీ కేంద్రాల వద్ద గంటల తరబడి బారులు తీరుతున్న పరిస్థితి నెలకొందని, ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బత్తుల మహేందర్ యాదవ్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు వేములవాడ పట్టణంలో వినతి పత్రం అందజేశారు. రైతుల ఎదుర్కొంటున్న ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, యూరియా సరఫరా సకాలంలో జరిగే లాగా చర్యలు తీసుకోవాలని మహేందర్ యాదవ్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సుమారు 60 శాతం మంది రైతులు యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇది పంటలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు. రైతుల శ్రమ వృధా కాకుండా, వారికి అవసరమైన ఎరువులు సమయానికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పార్వతి మహేష్, మొగిలి కర్ణాకర్, గొడుగు మహేష్, బండారి గవాస్కర్, ఈర్లపల్లి హరీష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com